


www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

## తప్పుదారి పట్టించిన గూగుల్ మ్యాప్

సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలోని గౌరవెల్లి ప్రాజెక్ట్ దగ్గర



➢ 3వ పేజిలో..

సోమవారం 11 డిసెంబర్ 2023 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12+12 సంపుటి : 06 సంచిక : 265 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

# ఆసిఫాబాద్ ఏజెన్సీపై చలి పులి పంజా

- రాష్ట్రంలో చలి తీవ్రత పెరుగుతోంది. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఏజెన్సీ గ్రామాల్లో.. రాష్ట్రంలోనే అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.
- సిర్పూర్(యు)లో మళ్లీ అత్యల్ప ఉష్ణోగ్రతలు
- కనిష్ఠంగా 10.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
- గిన్నెధరిలో 11.7.. ఆసిఫాబాద్‌లో 12.2
- చాలా జిల్లాల్లో 15 డిగ్రీలలోపే ఉష్ణోగ్రతలు
- రాజధాని హైదరాబాద్‌లో సాధారణం కంటే 3-4 డిగ్రీలు తక్కువ నమోదు



హైదరాబాద్ డిసెంబరు 10 (అక్షరం న్యూస్)

రాష్ట్రంలో చలి తీవ్రత పెరుగుతోంది. కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఏజెన్సీ గ్రామాల్లో.. రాష్ట్రంలోనే అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. జిల్లాలోని సిర్పూర్(యు) మండలంలో ఆదివారం అత్యల్పంగా 10.3డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా.. తిర్యాణి మండలం గిన్నెధరిలో 11.7, ఆసిఫాబాద్ మండలంలో 12.2, కెరమెరి మండలంలో 12.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదిలాబాద్ జిల్లాలో ఆదివారం కనిష్ఠ ఉష్ణోగ్రత 13.7 డిగ్రీలకు చేరింది. కామారెడ్డి జిల్లా గాంధారి మండలం రామలక్ష్మణపల్లిలో 14 డిగ్రీల చలి వణికించింది. అలాగే.. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఆదివారం 12.8, వికారాబాద్ జిల్లాలో 13.1, మెదక్ జిల్లా రామాయంపేటలో 14.1, మేడ్చల్ జిల్లాలో 14.4 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాజధాని హైదరాబాద్, శివారు ప్రాంతాల్లో సాధారణం కంటే 3–4 డిగ్రీల మేర తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. పటాన్‌చెరులో అత్యల్పంగా 14.6 డిగ్రీలు నమోదైంది. హనుమకొండలో ఆదివారం చలి అత్యల్పంగా 14.2 డిగ్రీలకు చేరింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రాత్రి ఉష్ణోగ్రతలు తుఫాను తర్వాత మరింత పడిపోయాయి. కారేపల్లి, కొత్తగూడెం జిల్లాలో గుండాలలో ఆదివారం అత్యల్పంగా 15.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు ఇలాగే 15 డిగ్రీలలోపే నమోదవుతుండడంతో ప్రజలు వణికిపోతున్నారు.



## కేసీఆర్‌కు రేవంత్ పరామర్శ

- ఆస్పత్రి లోపలికి తోడ్కొని వెళ్లిన కేటీఆర్
- కేసీఆర్ త్వరగా కోలుకొని అసెంబ్లీకి రావాలి
- శాసనసభలో ప్రజల పక్షాన మాట్లాడాలి
- ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వాలి
- చికిత్సకు ప్రభుత్వం తరఫున పూర్తి
- సహాయ సహకారాలు అందిస్తాం: రేవంత్
- కేసీఆర్‌ను పరామర్శించిన మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్ డిసెంబరు 10 (అక్షరం న్యూస్)

తుంటి మార్పిడి శస్త్రచికిత్స చేయించుకున్న మాజీ సీఎం కేసీఆర్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. మంత్రి సీతక్క, షబ్బీర్ అలీతో కలిసి రేవంత్.. సోమాజిగూడలోని యశోద ఆస్పత్రికి వెళ్లారు. ఆయనకు మాజీ మంత్రి కేటీఆర్ ఎదురుగా వచ్చి తొమ్మిదో అంతస్తులో ఉన్న కేసీఆర్ వద్దకు తోడ్కొని వెళ్లారు. అక్కడ కేసీఆర్‌తో మాట్లాడిన రేవంత్.. ఆరోగ్యం ఎలా ఉంది? అని అడిగి తెలుసుకున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై కేటీఆర్‌ను, వైద్యులను ఆరా తీశారు. అనంతరం ఆస్పత్రి నుంచి బయటకు వచ్చిన రేవంత్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్ ఆరోగ్యం కుదుటపడుతోందని, క్రమంగా కోలుకుంటున్నారని చెప్పారు. ఆయన చికిత్సకు సంబంధించి ప్రభుత్వం తరఫున సహాయ సహకారాలు అందిస్తామని, వైద్యం కోసం అన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించానని తెలిపారు. కేసీఆర్ త్వరగా కోలుకుని అసెంబ్లీకి రావాలని, ప్రజల పక్షాన మాట్లాడాలని ఆకాంక్షించారు. పాలనకు సంబంధించి ప్రభుత్వానికి ఆయన సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరుకుంటున్నామన్నారు. కాగా, సీఎం రేవంత్ రాకకు ముందు మంత్రి పొన్నం ప్రభాకర్ యశోద ఆస్పత్రికి వచ్చారు. కేటీఆర్, హరీశ్‌తో మాట్లాడి కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పొన్నం మీడియాతో మాట్లాడుతూ.. తన నియోజకవర్గానికి చెందిన కార్యకర్తను పరామర్శించేందుకు ఆస్పత్రికి వచ్చానని, ఇదే సందర్భంలో కేసీఆర్ కుటుంబ సభ్యులను పరామర్శించానని చెప్పారు. మరో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కూడా ఆస్పత్రికి వచ్చి కేసీఆర్‌ను పరామర్శించారు. ఆయన వెంట వీహెచ్, కోదండరెడ్డి ఉన్నారు.

## గురువు అనుగ్రహం ఉంటే అంత శుభమే..

➢ 6వ పేజిలో..

## క్రికెట్ అభిమానులకు నిరాశే.. తొలి టీ20 మ్యాచ్ వర్షార్పణం !

➢ మిగతా 2వ పేజిలో..



## సీఎం క్యాంప్ ఆఫీసుగా ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీసీ?

- మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రాన్ని సందర్శించిన ముఖ్యమంత్రి
- సంస్థ కార్యకలాపాలపై రేవంత్ ఆరా
- 33 ఎకరాల ప్రాంగణంలోని వివిధ బ్లాకుల పరిశీలన

హైదరాబాద్, డిసెంబరు 10 (అక్షరం న్యూస్)

ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం హైదరాబాద్, జూబ్లీహిల్స్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం(ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీసీ)లో ఏర్పాటు కానుందా ? అంటే ప్రస్తుతం అవుననే సమాధానమే వస్తుంది. ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీసీ ప్రాంగణంలోని గుట్ట మీద ఉన్న బ్లాక్‌లోకి సీఎం క్యాంపు కార్యాలయాన్ని మార్చేందుకు చర్చలు జరుగుతున్నాయనే ప్రచారం జోరుగా ఉంది. ఇందుకు బలం చేకూరుస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీసీని ఆదివారం సందర్శించారు. ప్రాంగణంలోని వివిధ బ్లాకులను సందర్శించి వివరాలు సేకరించారు. సంస్థలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలు, సంస్థ కార్యకలపాలపై అక్కడి ఫ్యాకల్టీతో మాట్లాడారు. అనంతరం ఆ సంస్థ డీజీ డాక్టర్ శశాంక్ గోయల్ సీఎంకు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. అయితే, తెలంగాణ ఏర్పాటైన నాటి నుంచి ఇటీవల వరకు ప్రగతి భవన్ సీఎం క్యాంపు కార్యాలయంగా కొనసాగిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ప్రగతి భవన్‌ను మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌గా మార్చారు. దీంతో వేరే ప్రాంతంలో సీఎం క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేయడం అనివార్యమైంది. ఇందుకు దాదాపు 33 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీసీ ప్రాంగణం సరైన చోటని సంబంధిత వర్గాలు భావిస్తున్నాయి. ఈ ప్రాంగణంలో ఒకేసారి దాదాపు 150 మంది కూర్చునే సామర్థ్యం కలిగిన నాలుగు హాళ్లు, పరిపాలక మండలి సమావేశం నిర్వహణకు వీలుగా బోర్డ్ రూమ్, 250 మంది కూర్చునే ఆడిటోరియం, అతిథులకు ఆశ్రయం ఇవ్వడానికి మంజీర, కృష్ణ, గోదావరి, తుంగభద్ర పేర్లతో వేర్వేరు బ్లాకులు ఉన్నాయి. ఈ ప్రాంగణంలో సీఎం క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేస్తే రోజువారీ జరిగే కార్యకలాపాలకు భద్రతా పరమైన ఇబ్బందులు కూడా ఉండవనే అభిప్రాయాలు ఉన్నాయి.

➢ మిగతా 2వ పేజిలో..

# ఆర్టికల్ 370 రద్దుపై నేడే సుప్రీం తీర్పు

- జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించిన ఆర్టికల్ 370ని కేంద్రప్రభుత్వం రద్దు చేయటం రాజ్యాంగబద్ధమేనా అన్నదానిపై సుప్రీంకోర్టు సోమవారం తీర్పును వెలువరించనుంది.
- జమ్మూకశ్మీర్ అంతటా భద్రత కట్టుదిట్టం
- 370ని సుప్రీం పునరుద్ధరిస్తుందన్న ఆశతో కశ్మీర్ పార్టీలు
- కోర్టు తీర్పు ఎలా వచ్చినా గౌరవించాలన్న బీజేపీ

న్యూఢిల్లీ, డిసెంబరు 10: (అక్షరం న్యూస్)

జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించిన ఆర్టికల్ 370ని కేంద్రప్రభుత్వం రద్దు చేయటం రాజ్యాంగబద్ధమేనా అన్నదానిపై సుప్రీంకోర్టు సోమవారం తీర్పును వెలువరించనుంది. ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ నేతృత్వంలో జస్టిసలు సంజయ్ కిషన్ కౌల్, సంజీవ్ ఖన్నా, బీఆర్ గవాయ్, సూర్యకాంత్‌లతో కూడిన ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఇవ్వనున్న తీర్పుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఆర్టికల్ 370 రద్దును వ్యతిరేకిస్తూ పలువురు దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు ఆగస్టు 2వ తేదీన విచారణను ప్రారంభించింది. 16 రోజులపాటు విచారణ జరిపిన ధర్మాసనం సెప్టెంబర్ 5వ తేదీన తన తీర్పును రిజర్వులో పెడుతున్నట్లు ప్రకటించింది. విచారణ సందర్భంగా



కేంద్రంతోపాటు ఆర్టికల్ 370 రద్దు అనుకూల పక్షాల తరఫున, వ్యతిరేక పక్షాల తరఫున పలువురు సీనియర్ న్యాయవాదులు వాదనలు వినిపించారు.

➢ మిగతా 2వ పేజిలో..

## అవినీతికి కాంగ్రెస్ గ్యారంటీ.. : డా. కే. లక్ష్మణ్

న్యూఢిల్లీ,డిసెంబరు 10: (అక్షరం న్యూస్)

కాంగ్రెస్ పార్టీ అంటేనే అవినీతికి, దోపిడీకి గ్యారంటీ అని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) డా. కే. లక్ష్మణ్ అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అంటే అభివృద్ధికి, పేదల సంక్షేమానికి గ్యారంటీ అని ఆయన వ్యాఖ్యానించారు. ఆదివారం ఢిల్లీలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. జార?ండ్‌లో కాంగ్రెస్ నేత ధీరజ్ సాహు నివాసంలో బయటపడ్డ కోట్లాది రూపాయల నోట్ల కట్టల గురించి వివరించారు. విచ్ఛిన్నకర రాజకీయాలకు కాంగ్రెస్



చిరునామాగా మారిందని అన్నారు.

సాహు నివాసంలో దొరికిన నగదును లెక్కించే మెషీన్లు సైతం పాడైపోయాయని, 5 రోజులుగా లెక్కించే పని కొనసాగుతోందని చెప్పారు. ఇప్పటి వరకు రూ. 300 కోట్లు లెక్కించగలిగారని, ఇంకా లెక్కించాల్సింది చాలా ఉందని తెలిపారు. సాహు కాంగ్రెస్ పార్టీ తరఫున మూడు పర్యాయాలు రాజ్యసభకు ఎన్నికయ్యారని, ఇలాంటి అవినీతిపరులకు కాంగ్రెస్ కొమ్ముకాస్తోందని ఆరోపించారు. ఎందుకంటే సాహు వంటి

➢ మిగతా 2వ పేజిలో..

# భట్టి విక్రమార్క మల్లు అనే నేను....

- అంచెలంచెలుగా ఎదుగుతూ....
- డిప్యూటీ సిఎంగా 'ఆర్థిక విద్యుత్ శాఖల మంత్రిగా'
- అణగారిన వర్గంలో ఆణిముత్యం
- రాజకీయచిత్రంలో మధిరకు అత్యున్నత స్థానం
- 17 ఏళ్ళు ప్రజాప్రతినిధిగా ప్రస్థానం.
- విజన్ ఉన్న నాయకుడిగా మధిరతో పాటు రాష్ట్రసమగ్రాభివృద్ధిపై ప్రజల ఆశలు
- అన్నివర్గాల ప్రజల్లో హర్షాతిరేకాలు
- అభివృద్ధి ప్రదాతగా భట్టి నిలిచిపోవాలని కోరుతున్న ప్రజలు.



హైదరాబాద్ డిసెంబరు 10 (అక్షరంన్యూస్)

సభలో వందమంది ఒకవైపు కౌరవుల్లా ఉన్నా పాండవులవలే ఐదుగురమే మిగిలినా ప్రజలకోసం పోరాడే ప్రశ్నించే గొంతుకగా ప్రభుత్వాన్ని నిలదీసీ... మధిర ప్రజల ఓటు తో "అటు పాలించేవాడైనా కావాలి.." లేదా "ప్రశ్నించేందుకైనా ఉండాలే" తప్ప తలవంచేదిగా ఉండరాదన్న మాటలతూటాలు ప్రత్యర్థుల బలహీనతలపై దాడితో, తన నాయకత్వంపై ప్రజల్లో ఉన్న నమ్మకానికి తన హామీ పత్రంతో జీవంపోసారు... ప్రజాప్రభుత్వం ౨ ఏర్పడుతుంది మీ ఆశీస్సులతో ఉన్నతపదవితో మీ ఆకాంక్షలు నెరవేర్చుతా, మధిరఅభివృద్ధికి కృషిచేస్తానన్న భరోసా కల్పించడం ద్వారా నాలుగోసారి ఎన్నికయ్యారు భట్టివిక్రమార్క. వైఎస్ రాజశేఖర్ రెడ్డిని గురువుగా, దైవంగా చెప్పుకునే ఈయన ఆయన ప్రజాసేవస్ఫూర్తితో ప్రజాసేవకు అంకితమయ్యానంటారు... అన్ని అర్హతలున్నా తన సామాజికతే అడ్డుగా అవరోధాలను ఎదుర్కొంటూ రాజకీయ పదవీ సోపానపటం లో %ఎఎ% కుర్చీకి ఒక్కఅడుగుదూరంలో నిలవడం నిజంగా ఆయన కృషికి అవరోధపుపరిక్షే... ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలన్న ఆలోచనలే ఆయుధంగా మధిర ప్రజల ఆశీస్సులు, అభిమానమే తన ఎదుగుదలకు మూలమని నమ్మే భట్టివిక్రమార్క తన ఆత్మ, ఊపిరి మధిరేదని, పాలనాప్రతిభను, సంస్కారాన్ని నేర్పింది మధిర ప్రజలేనని పేర్కొనడం ఆయన నాయకత్వ విధేయతకు నిదర్శనం..

అంచెలంచెలుగా 40 ఏళ్ళు సుధీర్ఘరాజకీయ జీవితంలో ఎన్నో పదవులు నిర్వహించిన %గా×జజ% అధినేతల ఆశీస్సులతో రాష్ట్రస్థాయినేతగా గుర్తింపుపొందారు. విద్యావంతునిగా, సౌమ్యునిగా రాజకీయచాణక్యునిగా కాంగ్రెస్ పార్టీలో ఉపముఖ్యమంత్రి పదవీతో గుర్తింపును పొందారు. మధిర చరిత్రలో 50 ఏళ్ల తర్వాత అమాత్యుని హోదాతో తనకంటూ ప్రజా ప్రతినిధిగా ఉన్నతశిఖరాన్ని పొందిన నాయకుడు భట్టివిక్రమార్క. అపర భగీరధుడిగా అభివృద్ధి ప్రదాతగా ఈ ప్రాంత ప్రజల మదిలో సుస్థిరమైన గుర్తింపు పొందిన ఆయన తనదైన మార్కు తో మరో మారు మధిర సమగ్రాభివృద్ధినీ కొనసాగిస్తారని, ఆకాంక్ష లను గుర్తుచేస్తూ మధిర ప్రజలు ఆయనకు అభినందనల విన్నపాలు చేస్తున్నారు.

విద్యార్థి దశ నుండి తన సోదరుడు మాజీ పిసిసి అధ్యక్షుడు మల్లుఅనంతరాములు ద్వారా రాజకీయ ఓనమాలు నేర్చుకున్న మల్లుభట్టివిక్రమార్కు ఎన్ ఎస్ యూ ఐ కార్యకర్త నుండి పిసిసి కార్యదర్శిగా పార్టీ పదవుల్లో ఎదిగారు. నిబద్ధత కలిగిన కార్యకర్తగా పార్టీకి విధేయునిగా ఉంటూ తన ప్రజాప్రతినిధిగా జీవితాన్ని అరంభించేందుకు అనేక ఒడిదొడుగులు ఎదుర్కొన్నారు. ఆంధ్ర బ్యాంకు బోర్డు డైరెక్టర్గా యువ నాయకుడిగా బాధ్యతలు నిర్వహించిన ఆయన,స్వర్గీయ సిఎం డా.వైఎస్. రాజశేఖర్రెడ్డి ఆశీస్సులతో 2007లో ఎమ్మెల్సీ గా గెలిచి రెండేళ్ళు కొనసాగారు. ఈప్రాంతానికి ప్రాతినిధ్యంవహించి మంత్రిగా పనిచేసిన శీలం సిద్ధారెడ్డి తదనంతరం సుధీర్ఘకాలం కమ్యూనిష్టుల ఏలుబడిలో కొనసాగిన మధిరస్థానానికి, డిలిమిటేషన్ ప్రక్రియతో ఎస్సీ రిజర్వ్ కాబడిన మధిర స్థానానికి 2009లో శాసనసభ్యునిగా కాంగ్రెస్పార్టీ టిక్కెట్ తో గెలుపొందారు. అప్పటినుండి 2014, 2018తోపాటు ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లో గెలుపొందారు. మధిర ప్రాంతం అభివృద్ధికి బాటలువేసిన నాయకునిగా, ఉమ్మడిరాష్ట్రప్రభుత్వంలో చీఫ్ విప్ గా, డిప్యూటీ స్పీకర్ గా పనిచేసారు. 2014-18 మంతకాలంలో మరోమారు శాసనసభ్యులు ఎన్నికైన ఆయన కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పార్టీ బలోపేతానికి శాసనసభలో పార్టీ సీఎల్పీ ఉప నాయకుడిగా పనిచేశారు. 3 వ సారి గెలిచిన ఆయన 2018-23 వరకు సిఎల్ పి నేత గా భాధ్యతలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రానికి నాలుగవసారి మధిర నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మల్లుభట్టివిక్రమార్క ఉపముఖ్యమంత్రిగా,ఆర్థిక, విద్యుత్ శాఖ ల మంత్రి గా బాధ్యతలను చేపట్టడం తెలిసిందే. రాష్ట్ర ఏర్పాటుకు ముందు ఉమ్మడి రాష్ట్ర శాసనసభలో చీఫ్ విప్ గా కొంతకాలం, ఆతరువాత డిప్యూటీస్పీకర్ పనిచేసారు. తెలంగాణ ఉద్యమపోరులో ప్రజల ఆకాంక్షలకు అనుగునంగా తెలంగాణ రాష్ట్రఏర్పాటుపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసన సభలో తీర్మాణాన్ని ప్రవేశపెట్టి అమోదింపచేసిన ఘనత భట్టిదే. ప్రజాసంక్షేమం, అభివృద్ధిపై దృష్టిసారించే ఈయన 2009లో తొలిసారి ప్రాతినిధ్యం వహించిన కాలంలో మధిర ప్రాంతానికి రూ. 1800కోట్లకు పైగా విధులతో రహదారులు, తాగునీటి, సాగునీటి వనరులు సద్వినియోగంపై దృష్టిసారించి ముడిట్లను నిర్మించారు. మున్నెరు. కట్టలేరు నదులపై చెక్ ధ్యా%శీ% లను నిర్మించి, సుజల స్రవంతి తో ప్రజలకు తాగు రైతాంగానికి సాగునీటిని అందించి, రెండుపంటలను సాగుచేసుకునేదిశగా చర్యలు చేపట్టారు. పర్యాటకరంగాన్ని ఆదరించేలా మండల కేంద్రాల పరిధిలోని చెరువులను ఆధునికీకరించారు. నియోజవర్గాన్ని మధిరకేంద్రంతో అనుసంధానం చేస్తూ అంతరాష్ట్రరహదారుల విస్తరణకు కృషిచేసారు. అలాగే విద్యారంగాన్ని పటిష్టం చేసే క్రమంలో వ్యవసాయపాలిటెకి ప్రభుత్వ (సాంకేతిక) పాలిటెక్నిక్స్ ఏర్పాటు చేయించారు. కెజి నుండి పీజీ వరకు విద్యారంగానికి ప్రభుత్వ ప్రయివేటు రంగాల్లో అవకాశాలను సుగమం చేసారు. మధిర సమగ్రాభివృద్ధి లక్ష్యంతో అడుగులేసిన ఆయనకు రాష్ట్ర ఏర్పాటు తరువాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వంలో ఎటువంటి అభివృద్ధి జరగకపోగా, మదిర ప్రాంతం రియల్ ఎస్టేట్ రంగం మినహా అన్ని రంగాల్లో మోడుబారిందని చెప్పవచ్చు. భట్టివిక్రమార్క రెండోసారి కాంగ్రెస్ ప్రభుత్వంలో కీలక పాత్ర పోషించనుందనుండడంతో 2009లో లాగే మరోమారు నిధులవర్షంతో ఈప్రాంతం సమగ్రాభివృద్ధి చెందుతుందని, ప్రజల సమస్యలు పరిష్కారమౌతాయన్న ఆశతో ప్రజలు ఉన్నారు.

భట్టివిక్రమార్క ముందున్న నాటి మధిర అభివృద్ధి ఆలోచనల పరంపరలో రాష్ట్రవిభజనతో కుదేలైన విద్యా వర్తకవ్యాపార రంగాల పురోగతిపై దృష్టి సారించాలి.

### భట్టివిక్రమార్క ముందున్న మధిర సమగ్రాభివృద్ధి ఆలోచనలో కొన్ని:

1.రాష్ట్రవిభజనతో కుదేలైన విద్యా, వర్తక వ్యాపార రంగాల పురోగతిపై దృష్టి సారించాలి.

2. మధిరను సబ్ డివిజన్ కేంద్రంగా ఏర్పాటుచేయాలి

3. నాటి వైభవాన్ని గుర్తుచేసుకునేలా ప్రభుత్వ విభాగాలు కేంద్రీకృతంకావాలి

4. మహిళాసాధికారతకై ఇందిరమ్మడైరీ ఏర్పాటుపై దృష్టి

5. అంతరాష్ట్రసరిహద్దు ' సీపోర్ట్ స్టోరేజో గోడాన్ ' ఏర్పాటు

6. ఉన్నతసాంకేతిక విద్యావకాశాల దిశగా (జే ఎన్ టియు) ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు,

7. ఈప్రాంత రైతాంగానికి సీతారామతో సాగునీటి సమస్య తీర్చాలి.

8. సబ్ కోర్టు ఏర్పాటు, భవననిర్యాణంపై తక్షణ చర్యలు చేపట్టాలి.

9. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల దిశ గా 'పారిశ్రామికీకరణ'పై దృష్టి

10. వ్యవసాయాధారిత ఉత్పత్తులు, ఉత్పాదకతల ప్రోత్సాహకాలు కల్పించాలి.

11. మోడల్ నీయోజకవర్గంగా రూపుదిద్దాలన్న లక్ష్యం దిశగా అభివృద్ధి చేయాలి.

12 అండర్ డ్రైనేజీ వ్యవస్థ నిరంతరవిద్యుత్

13. కేజీ నుండి %ూ+% వరకు ఉన్నత ప్రమాణాలతో విద్యాభోదన

14 . ఎక్స్ప్రెస్ హైవేకు సమాంతరంగా రింగ్ రోడ్ నిర్మాణం

15. మదిర- మడుపల్లి అనుసంధానం, వైరానదిపై బ్రిడ్జ్

16. టిటిడి కళ్యాణమండపం వేరపాఠశాల ఏర్పాటు

17. మడుపల్లి లో ప్రతిపాదిత లీడ్ క్యాప్ పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలి.

18. చిరు వ్యాపారులు, వీధి వ్యాపారులకు దుకాన సముదాయాన్ని నిర్మించాలి.

19.అన్ని సేవలతో 100 పడకల ఆసుపత్రి నీ ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలి.

20. రైల్వే పెండింగ్ అంశాలు అందర్ బ్రిడ్జి నిర్మాణంలతో పాటు పలు అంశాలపై దృష్టిసారించాలని ప్రజలు కోరుతున్నారు.

# రైతు కంట కన్నీరు మిగిల్చిన.. మిచౌంగ్ తుఫాన్ ..





### వేలాది ఎకరాల్లో దెబ్బతిన్న పంటలు

హైదరాబాద్ డిసెంబరు 10 (అక్షరంన్యూస్)

బంగాళాఖాతంలో ఏర్పడ్డ మిచౌంగ్ తుఫాన్ రైతు కంట కన్నీరే మిగిల్చింది వేలాది ఎకరాల్లో మిర్చి వరి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి ఇప్పటికే మిర్చి తోటలకు లక్షలాది రూపాయలు పెట్టుబడి పెట్టి కాతపూత దశలో రెండు రోజులుగా భారీ వర్షం పడటంతో లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో మిర్చి పూర్తిగా దెబ్బ తిన్నది. చేతికందిన వరి పంట నీటిలో మునిగిపోయింది దీంతో రైతన్నలు దిక్కుతోచని స్థితిలో పడ్డారు ఆరుకాలం కష్టపడి చేతికి అందిన సమయంలో అకాల తుఫాను కారణంగా రైతన్నలు నట్టేట మునిగిపోయారు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టామని రైతన్నలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికే భారీగా పెట్టుబడులు పెట్టామని ఆందోళన చెందుతున్నారు ప్రభుత్వం స్పందించి వీలైనంత తొందరగా అంత సర్వేలు చేపట్టి రైతన్నలను ఆదుకోవాలని మండల రైతులు కోరుతున్నారు.

# అవినీతికి కాంగ్రెస్ గ్యారంటీ.. : డా. కే. లక్ష్మణ్

మొదటిపేజీ తరువాయి..

నేతలు కాంగ్రెస్ పార్టీకి ఏటీఎంలా మారారని విమర్శించారు.ధీరజ్ సాహు వ్యవహారంపై ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్, ప్రియాంక గాంధీ ఎవరూ మాట్లాడడం లేదని డా. లక్ష్మణ్ అన్నారు. యూపీఏ హయాంలో రూ. 12 లక్షల కోట్ల విలువైన కుంభకోణాలు జరిగాయని దుయ్యబట్టారు. విపక్ష కూటమి (ఇండియా) నేతల అవినీతిని వెలికి తీస్తుంటే దర్యాప్తు సంస్థలపై బురద జల్లుతున్నారని మండిపడ్డారు. అవినీతి పరులు తిన్న సొమ్మంతా ప్రధాని మోడీ కక్కిస్తారని లక్ష్మణ్ అన్నారు. జార?ండ్ రాష్ట్రంలో కుంభకోణాలు పెరిగిపోయాయని ఆరోపించారు.

చిన్న అవినీతి ఆరోపణ కూడా లేకుండా ప్రధాని మోడీ పాలన అందిస్తుంటే ప్రతిపక్షాలు సహించలేకపోతున్నాయని వ్యాఖ్యానించారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా ప్రజలు మోడీకి బ్రహ్మరథం పడుతున్నారని, 2024లో మరోసారి బీజేపీ గెలుపొంది మోడీ మూడో పర్యాయం ప్రధాని కావడం ఖాయమని డా. కే. లక్ష్మణ్ అన్నారు. అంతేకాదు, మోడీ నేతృత్వంలో భారతదేశం ప్రపంచంలోనే 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా కూడా ఎదుగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అవినీతిపరులకు ప్రజలు బుద్ధి చెప్పాలని లక్ష్మణ్ అన్నారు.

### మధ్యప్రదేశ్‌పై నేడో రేపో నిర్ణయం

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి ఎంపికపై ఒకట్రెండు రోజుల్లో నిర్ణయం వెలువడుతుందని డా. లక్ష్మణ్ చెప్పారు. ప్రజాస్వామ్యయుతంగా ఎమ్మెల్యేల అభిప్రాయాలు తెలుసుకుని, ఆ ప్రకారం పార్టీ నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. సిట్టింగ్ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కొనసాగించాలా లేదా కొత్త వ్యక్తిని ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టాలా అన్న విషయం కూడా ఎమ్మెల్యేల అభిప్రాయం మేరకే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

రాష్ట్రంలో సీనియర్ నేతలు కైలాశ్ విజయవర్గీయ, నరేంద్ర సింగ్ తోమర్ సహా మరికొందరు ఎమ్మెల్యేలుగా పోటీ చేసి గెలుపొందారని, సీఎం రేసులో వారు కూడా ఉంటారన్న ప్రచారం జరుగుతున్నప్పటికీ అంతిమంగా పార్టీ నిర్ణయం మేరకు ఎవరో ఒకరు ముఖ్యమంత్రి అవుతారని చెప్పారు. పార్టీ అవసరాల కోసం కొందరు నేతలను కేంద్రం నుంచి రాష్ట్రాలకు, ప్రభుత్వం నుంచి పార్టీకి, రాష్ట్రం నుంచి కేంద్రానికి మార్చుతూ ఉంటుందని లక్ష్మణ్ తెలిపారు. ఎవరికి ఏ బాధ్యత అప్పగించినా క్రమశిక్షణ కల్గిన సైనికుల మాదిరిగా పనిచేస్తారని తెలిపారు.

### మజ్లిస్‌ను మచ్చిక చేసుకునేందుకే

సీనియర్ శాసనసభ్యులను ప్రొటెం స్పీకర్‌గా నియమించాలన్న సాంప్రదాయాన్ని పక్కనపెట్టి మజ్లిస్ పార్టీని మచ్చిక చేసుకోవడం కోసం కాంగ్రెస్ పార్టీ అక్బరుద్దీన్ ఓవైసీని ఆ సీటుపై కూర్చోబెట్టిందని ఎంపీ లక్ష్మణ్ ఆరోపించారు. ప్రభుత్వం ఎవరి పేరును సిఫార్సు చేస్తే గవర్నర్ వారిని ప్రొటెం స్పీకర్‌గా నియమిస్తారని తెలిపారు. అక్బరుద్దీన్ కంటే సీనియర్లు ఎన్నికైన ఎమ్మెల్యేల్లో ఉన్నప్పటికీ కాంగ్రెస్ రాజకీయం చేసిందని అన్నారు. అందుకే బీజేపీ ఈ చర్యను వ్యతిరేకించిందని తెలిపారు.

# సీఎం క్యాంప్ ఆఫీసుగా ఎంసీఆర్‌హెచ్ఆర్‌డీసీ?

మొదటిపేజీ తరువాయి..

మరోవైపు ఎంసీఆర్ హెచ్ఆర్డీసీ అటానమ్‌సగా ఉండడంతో ముఖ్యమంత్రి హోదాలో సీఎం ఆ సంస్థను సందర్శించారనే చర్చ కూడా ఉంది. దీంతో క్యాంపు కార్యాలయం అంశంలోఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాల్సి ఉంది. కాగా, ఎంసీఆర్‌హెచ్ఆర్‌డీసీ సందర్శనలో సీఎం వెంట మంత్రి సీతక్క, మాజీ మంత్రి షబ్బీర్ అలీ, హైదరాబాద్ కలెక్టర్ తదితరులు ఉన్నారు.

# ఆర్టికల్ 370 రద్దుపై నేడే సుప్రీం తీర్పు

మొదటిపేజీ తరువాయి..

జమ్ముకశ్మీర్‌ను రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించిన జమ్ము కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని కూడా పలువురు పిటిషనర్లు వ్యతిరేకించారు. కాగా, సుప్రీంకోర్టు తీర్పు వెలువడనున్న నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జమ్ముకశ్మీర్‌లో భద్రతను కట్టుదిట్టం చేశారు.

### రాజ్యాంగ వ్యతిరేకం: ముఫ్తీ

సుప్రీంకోర్టు తీర్పు జమ్ముకశ్మీర్ ప్రజలకు అనుకూలంగా ఉంటుందని ఆశిస్తున్నట్లు నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా చెప్పారు. ఆర్టికల్ 370 రద్దు రాజ్యాంగవ్యతిరేక చర్య మాత్రమేగాక జమ్ముకశ్మీర్ ప్రజలకు ఇచ్చిన హామీల ఉల్లంఘన కూడా అని, సుప్రీంకోర్టు తీర్పు దీనినే స్పష్టం చేస్తుందని భావిస్తున్నానని పీడీపీ అధ్యక్షురాలు ముఫ్తీ పేర్కొన్నారు. బీజేపీ ఎజెండాను సుప్రీంకోర్టు ముందుకు తీసుకెళ్లకూడదని, దేశ సమగ్రతను కాపాడాలన్నారు. డెమోక్రటిక్ ప్రోగ్రెసివ్ ఆజాద్ పార్టీ అధినేత గులాం నబీ ఆజాద్.. ఆర్టికల్ 370తో జమ్ముకశ్మీర్ ప్రజలు భావోద్వేగపూరిత సంబంధాన్ని కలిగి ఉన్నారని, దానిని పునరుద్ధరించాలని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పును అందరూ గౌరవించాల్సిందేనని బీజేపీ జమ్ముకశ్మీర్ అధ్యక్షుడు రవీందర్ రైనా చెప్పారు.

# క్రికెట్ అభిమానులకు నిరాశే.. తొలి టీ20 మ్యాచ్ వర్షార్పణం !

హైదరాబాద్ డిసెంబరు 10 (అక్షరంన్యూస్)

భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరగాల్సిన మొదటి టీ20 రద్దయ్యింది. టాస్ కూడా పడకుండానే ఈ మ్యాచ్ ను రద్దు చేయాల్సి వచ్చింది. మ్యాచు ప్రారంభానికి ముందు నుంచే ప్రారంభమైన వర్షం.. ఎంత సేపటికి ఆగకపోవడంతో మ్యాచును రద్దు చేశారు అంపైర్లు. వర్షం ఆగుతుందని భావించనప్పటికీ.. ఆగకపోవడంతో అంపైర్లు నిర్ణయం తీసుకున్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 100 రోజుల్లో అమలు చేస్తాం...

**- ఆరోగ్య శ్రీ, ఉచిత బస్సు ప్రయాణం పథకాలను ప్రారంభించిన కొమ్మూరి...**



బచ్చన్నపేట/డిసెంబర్ 10/అక్షరం న్యూస్:
ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 100 రోజుల్లోనే అమలు చేస్తామని జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. ఆదివారం బచ్చన్నపేట మండల కేంద్రంలోని 30 పడకల ఆరోగ్య కేంద్రంలో 10 లక్షల ఆరోగ్య భీమా పథకం అమలును ఎంపీపీ నాగజ్యోతి అధ్యక్షతన డాక్టర్ సిద్ధార్థ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. అనంతరం జనగామ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఉచిత ప్రయాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ప్రకటించిన 6 గ్యారెంటీలను అమలు చేసి చూపిస్తామన్నారు. ఆరోగ్య శ్రీ కార్డులు అందించి పూర్తిస్థాయిలో రూ.10 లక్షల మేరకు వైద్య సహాయంకు అమలు చేస్తున్నామని అన్నారు. రెండు రోజుల్లోనే రెండు పథకాలను అమలు చేసి ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విశాలాక్షి, ఎంపీడీవో రఘురామకృష్ణ, జిల్లా వ్యవ సాయ అధికారి వినోద్ కుమార్, వైద్య బృందం, జిల్లా యూత్ అధ్యక్షులు బనుక శివరాజు యాదవ్, ఎంపీటీసీ లు మసూద్, నల్లగోని పుష్ప బాలకిషన్ గౌడ్, అలువాల రాధా ఎల్లయ్య, మహిళా అధ్యక్షురాలు వేణు వందన, దిడిగ రమేష్, వెంకట్ రెడ్డి, కోడూరు మహాత్మ చారి, నరసింగారావు, దాచేపల్లి రాజయ్య, ఎండి గౌస్, యూసుబ్, బుర్ర బాణమని పాల్గొన్నారు.

# వట్టినాగులపల్లిలో మన్నే శ్రీనివాస్ గురుస్వామి ఆధ్వర్యంలో 18వ మహాపడి పూజ...



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 10/ అక్షరం న్యూస్ : నార్సింగి మున్సిపాలిటీ వట్టినాగులపల్లిలో ఆదివారం అయ్యప్ప స్వామి 18వ మహాపడి పూజ కన్నుల పండుగగా జరిగింది. మన్నే శ్రీనివాస్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి 18వ మహాపడి పూజను వట్టినాగులపల్లి ఎంఎల్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. వట్టినాగులపల్లిలతో పాటు చుట్టు పక్కల గ్రామాల భక్తులు, అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మంగళహారతి ఇచ్చి 18 మెట్లపై కర్పూరాన్ని వెలిగించారు. ఈ సందర్భంగా స్వాములకు అన్నదాన ప్రభువులుగా భిక్షను ఏర్పాటు చేశారు. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను సన్మానించిన బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 10/ అక్షరం న్యూస్ : ప్రజా నాయకుడు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ప్రజల సంక్షేమానికి పాటుపడుతారని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ పద్మావతి పాపయ్యయాదవ్ వెల్లడించారు. 4 పర్యాయాలు గెలుపొందిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను ఆదివారం ఆమె మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ గత మూడు పర్యాయాలుగా అనేక అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దారన్నారు. 4వసారి గెలుపొందడంతో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ప్రజలు అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. 7వ డివిజన్ కాలనీ ప్రెసిడెంట్స్ కిషోర్‌రెడ్డి, మస్తాన్ షరీఫ్, ఠాకూర్, మిస్బావుద్దీన్, నదీం, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్





రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 10/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ తెలిపారు. నూతన ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాజీవ్ ఆరోగ్య శ్రీ, తెలంగాణ వ్యాప్తంగా మహిళ మణులకు ఫ్రీ బస్సు ప్రయాణం మహాలక్ష్మి పథకం రాజేంద్రనగర్ లోని బుద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ఈ పథకాలను వినియోగించుకొని లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ చైర్మన్ కస్తూరి నరేందర్, రాజేంద్రనగర్ కార్పొరేటర్ అర్చన జయప్రకాశ్, ఆర్డీవో మల్లయ్య, ఆర్టీసీ డీఎం, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సొంత నిధులతో పార్కును అభివృద్ధి చేసిన కార్పొరేటర్ తలారి చెంద్రశేఖర్

**పిల్లలకు ఆటసామాగ్రీ ఏర్పాటు చేసిన కార్పొరేటర్ తలారీ చంద్రశేఖర్**





రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 10/ అక్షరం న్యూస్ : బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ 1వ వార్డులోని సుబ్రహ్మణ్యం కాలనీలో తన సొంత నిధులతో కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్ పార్కును అధునాతన పద్దతిలో ఆధునీకరించారు. పిల్లలకు పార్కులో సౌకర్యవంతంగా ఉండేలా ఆట సామాగ్రిని ఏర్పాటు చేశారు. ఆదివారం ఈ పార్కు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యుగంలో పిల్లలకు ఆటపాటలపైన శ్రద్ధ తగ్గుతుందని ఉద్దేశంతో పిల్లలు ఆడుకునే విధంగా కార్పొరేటర్ తలారీ చంద్రశేఖర్ ఆటసామాగ్రి ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పిల్లలు ఆటలు ఆడడం వలన శరీరం ఎంతగానో దృఢత్వంగా ఉండి పిల్లల మేధాశక్తిని పెంచుతాయన్నారు. మిగిలిన కాలనీలలో కూడా త్వరలో ప్రతి ఒక్క కాలనీలలో ఉపయోగపడే విధంగా పార్కులను అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ తలారీ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం పార్కులను అభివృద్ధి పరుస్తున్నామన్నారు. పిల్లలకు ఉపయోగపడేలా ఆట సామాగ్రి, బెంచీలు, తదితర వాటిని సమకూర్చడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని కాలనీలలో పార్కులను ఆధునీకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో 4వ డివిజన్ కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి, భతుల నరేందర్, రాములు, కాలనీ అధ్యక్షులు రమేష్, ప్రవీణ్, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# తప్పుదారి పట్టించిన గూగుల్ మ్యాప్



అక్కన్నపేట/సిద్దిపేట,డిసెంబర్ 10 (అక్షరం న్యూస్)
గూగుల్ రోడ్ మ్యాప్ ఓ వ్యాన్ ని ప్రాజెక్టు నీళ్లలోకి తీసుకెళ్లింది. సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలోని గౌరవెల్లి ప్రాజెక్ట్ దగ్గర గూగుల్ మ్యాప్ తప్పుదారి పట్టించి ప్రమాదంలో నెట్టివేసింది. గుడాటిపల్లి వద్ద నిర్మించిన గౌరవెల్లి ప్రాజెక్టులో ఓ వ్యాన్ చిక్కుకోవడానికి కారణమైంది. ఆదివారం తెల్లవారుజామున జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పాల ప్యాకెట్ కవర్ లోడ్ తో హుస్నాబాద్ నుండి హైదరాబాదుకు వెళుతు డ్రైవర్ కు దారిపై సరైన అవగాహన లేకపోవడంతో స్మార్ట్ ఫోన్ లో గూగుల్ రూట్ మ్యాప్ ఆధారంగా వ్యాన్ ని నడిపారు. నందారం స్టేజి దాటిన తర్వాత సూటిగా రోడ్డు ఉందని గూగుల్ చూపగా, చీకట్లో వ్యాన్ ని నడుపుతూ అలాగే వెళ్లారు. వానల వల్ల నిలిచిన నీరు అనుకుని ముందుకు వెళ్లగానే లోతు పెరిగింది. వ్యాన్ క్యాబిన్ వరకు నీళ్లు చేరి కొద్దిగా లోపలికి వచ్చి వాహనం పనిచేయడం ఆగిందని గ్రహించిన డ్రైవర్ తో సహా ముగ్గురు వ్యాన్ దిగి మెల్లగా సమీపంలోని జలు బాయ్ తండా కు వెళ్ళారు. విషయం గ్రామస్తులకు తెలుపగా వ్యాన్ ప్రాజెక్టు నీటిలోకి వెళ్లిందని గ్రహించిన గ్రామస్తులు వ్యాన్ కి తాళ్లు కట్టి జెసిబి సహాయం తో వెనక్కులాగడంతో అతి కష్టం మీద బయటకు వచ్చింది. అయితే గత నాలుగు నెలల క్రితం ఓ లారీ కూడా గూగుల్ రూట్ మ్యాప్ తప్పుదారి పట్టియడంతో ఇదే రీతిగా ప్రాజెక్ట్ నీటిలోకి దూసుకెళ్లింది. అప్పుడు కూడా డ్రైవర్ అప్రమత్తుతో ప్రాణాపాయం తప్పగా, గ్రామస్తులు జెసిబి సహాయంతో లారీని బయటికి తీశారు. వాస్తవానికి నందారం స్టేజ్ వద్ద రోడ్డు స్టాపర్లను ఏర్పాటు చేసి వాహనాలను అక్కడి నుండి బైపాస్ రోడ్డు ద్వారా దారి మళ్ళించారు. అయితే స్టాపర్లు రోడ్డు పక్కన పడిపోయాయి, ఎవరు పట్టించుకోలేదు. దీంతో వ్యాన్ ఆ దారిలో వెళ్లి ప్రాజెక్టు నీటిలోకి దూసుకుపోయింది. ఇప్పటికైనా నందారం నుండి ఉన్న దారిని పూర్తిగా మూసివేయాలని గ్రామస్తులు, స్థానికులు కోరుతున్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలకు రంగం సిద్ధం

**రిజర్వేషన్లు మారుతాయా?**

**పాత రిజర్వేషన్లు కొనసాగేనా.?**

**ఓదెల/పెద్దపల్లి డిసెంబర్ 10(అక్షరం న్యూస్)**



తెలంగాణరాష్ట్రంలోని 12,769 గ్రామపంచాయతీల కు 2018 పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ప్రస్తుతం కొనసాగుతున్న పాలకవర్గం పదవీకాలం 2024 జనవరి 31న వస్తుంది. 2024 ఫిబ్రవరి నుండి నూతన గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నిక కావలసి ఉంటుంది. 2018 లో పాలకవర్గం రిజర్వేషన్ 5 సంవత్సరాలకు ఒక కాలపరిమితి, మరొక 5 సంవత్సరాలకు 2 పర్యాయములు సర్పంచులు, వార్డు సభ్యులు 10 సంవత్సరాల కాలానికి ఒకే రిజర్వేషన్ కొనసాగుతుందని చట్టం చేయడం జరిగింది. ఈ విధానం రూపొందించిన బి.ఆర్.ఎస్ ప్రభుత్వం మారింది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొనసాగుతున్న ప్రభుత్వం గత ప్రభుత్వం రూపొందించిన10 సంవత్సరాల కాలపరిమితి మరియు రెండు పర్యాయాల రిజర్వేషన్ మారుస్తుందా...? లేదా అనేది రాజకీయ నాయకుల సమాలోచన గ్రామపంచాయతీ ఎన్నికల కోసం సిద్ధమవుతున్న ఆశావాహులు ఆశతో రిజర్వేషన్ మారుతుందా...? లేదా అని రాజకీయ నాయకులు సందిద్ద%శీ% లో ఉన్నారు. ఎస్సీ ,ఎస్టీ, బీసీ, జనరల్, మహిళా రిజర్వేషన్ ఆశావాహులు అవకాశం కోసం వేయి కండ్లతో ఎదురుచూస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ వద్ద 224 నూతన గ్రామపంచాయతీల ఏర్పాటు గురించి గవర్నర్ సంతకం కోసం ఫైల్ పెండింగ్లో ఉంది. ఎన్నికల నోటిఫికేషన్ సమయం వరకు నూతన 224 గ్రామ పంచాయతీల ఏర్పాటు గురించిన పెండింగ్ ఫైల్ పై సంతకం పెడితే మొత్తం 12,769 గ్రామపంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. ఒకవేళ గవర్నర్ సంతకం కానీ 224 నూతన గ్రామపంచాయతీలో ఏర్పాటు గురించిన అంశం పెండింగ్లో ఉంటే పాత గ్రామపంచాయతీలు అయిన 12,769 గ్రామపంచాయతీలకు మాత్రమే ఎన్నికలు జరగనున్నాయి. 2024వ సంవత్సరం ఎన్నికల సంవత్సరం గా మారుతుంది. ఎందుకనగా 2024 గ్రామపంచాయతీ ఎన్నికలు, మండల పరిషత్తు ఎన్నికల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎంపీపీ, జిల్లా పరిషత్ చైర్మన్ ఖాళీ అయినా శాసనమండలి సభ్యుల ఎన్నిక పార్లమెంటు ఎన్నికలు జరగనున్నాయి.

## ఉద్యమకారులపై కేసులు ఎత్తి వేస్తున్నట్లు ప్రకటించడం పట్ల హర్షం

**-హర్షం వ్యక్తం చేసిన వైయస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షులు చొక్కాల రాము**



రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ డిసెంబర్ 10 (అక్షరం న్యూస్): ప్రత్యేక తెలంగాణ కొరకు పోరాటం చేసిన ఉద్యమకారులపై పెట్టిన కేసులను ఎత్తి వేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం పట్ల రాజన్న సిరిసిల్ల జిల్లా వైయస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షులు చొక్కాల రాము హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చొక్కాల రాము మాట్లాడుతూ గత ప్రభుత్వము ఉద్యమకారులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయలేదని ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తి వేస్తున్నట్లు ప్రకటించడం పట్ల వైయస్సార్ పార్టీ జిల్లా తరఫున హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కొరకు మరియు ప్రత్యేక రాజన్న సిరిసిల్ల జిల్లా కొరకు అనేక ఉద్యమాలు చేపట్టామని మాపై అనేక మంది ఉద్యమకారులపై అక్రమ కేసులు పెట్టారని ఇప్పటివరకు కొన్ని సంవత్సరముల నుండి కోర్టుల చుట్టూ పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతున్నామని వీటిని కూడా కేసులు ఎత్తివేయాలని ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో చొక్కాల రాముతో పాటు కంసాల మల్లేశం పాల్గొన్నారు.

## భద్రాద్రి రాముని దర్శించుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**మంత్రులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికిన దేవాలయ అర్చకులు.**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 10 /అక్షరం న్యూస్ : రామాలయం అంతరాలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన డిప్యూటీ సీఎం, మంత్రులు. లక్ష్మీ తాయారమ్మ ఆలయంలో మంత్రులకు వేద ఆశీర్వచనం చేసిన వేద పండితులుమంత్రులకు స్వామివారి చిత్రపటం ఇచ్చి ప్రసాదాన్ని అందజేసిన దేవాలయం కార్యనిర్వాహణ అధికారి రమాదేవి. దర్శన అనంతరం మీడియాతో మాట్లాడిన భట్టి విక్రమార్క తెలంగాణ ప్రజల ఇష్టాలు, కోరికలకు అనుగునంగా తమ ప్రభుత్వ పాలన ఉంటుందని చెప్పారు. భద్రాద్రి ఆలయం మతసామరస్యానికి ప్రతీకని చెప్పారు. రాములవారి పెళ్ళికి ముస్లిం రాజు తానిషా ప్రభువు ముత్యాల తలంబ్రాలు పంపి మతసామరస్యాన్ని కాపాడుతూ లౌకికవాదాన్ని పెంపొందించారన్నారు.

తమ ప్రభుత్వం దేశంలో లౌకికవాదం ఎల్లప్పుడు విలసిల్లాలని కోరుకుంటుందని చెప్పారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన తమ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వమని చెప్పారు. ప్రజలకు జవాబుదారీగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రభుత్వం ప్రజల సమస్యల పరిష్కారానికి ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని చెప్పారు. ఈ దేశాన్ని రాష్ట్రాన్ని సుభిక్షంగా ఉంచాలని రాముల వారిని వేడుకున్నామని చెప్పారు. జిల్లా సమగ్ర అభివృద్ధికి భద్రాద్రి దేవాలయం అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు.

## భద్రాచలంలో ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 10/ అక్షరం న్యూస్ : భద్రాచల శాసనసభ్యులు తెల్ల వెంకటరావు భద్రాచలం ఏరియా ఆసుపత్రి నందు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం వైద్య సాయం 10 లక్షలు రూపాయలు పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేయూత పథకం కింద ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితిని 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. పేద ప్రజలకు ఇదొక వరం లాంటిదని ఆయన అన్నారు. ఈ పథకం శనివారం నుండి 10 లక్షల వరకు నగుతరహిత ప్రజలకు అందుబాటులో వస్తుందని ఆయన అన్నారు. భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ప్రతీక్ జైన్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని పేద ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పేద ప్రజలకు వైద్య సాయం కింద 10 లక్షలు పెంచడం చాలా సంతోషకరమని పిఓ అన్నారు. భద్రాచలం ఆర్డీవో మంగీలాల్ మాట్లాడుతూ ఈ ఆరోగ్య శ్రీ పథకం 10 లక్షల కు పెంచటం సంతోషకరమని ఆర్డీవో అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీ ఏ ప్రాజెక్ట్ అధికారి ప్రతీక్ జైన్, భద్రాచలం ఆర్డీవో మంగీలాల్ తాసిల్దార్ శ్రీనివాస్ మరియు ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## క్రిస్మస్ పర్వదినం సందర్భంగా 250 మందికి నూతన వస్త్రాలను పంపిణి చేసిన నార్సింగి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పెద్దపులి కిషన్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 10/ అక్షరం న్యూస్ : సేవా కార్యక్రమాలు మనసుకు ఎంతో తృప్తిని ఇస్తాయని నార్సింగి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పెద్దపులి కిషన్(కృష్ణ) అన్నారు. క్రిస్మస్ పండుగను పురస్కరించుకోని ఆదివారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని 250 మందికి నూతన వస్త్రాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం 250 మంది వితంతువులు, వికలాంగులకు తన సొంత ఖర్చుతో నూతన వస్త్రాలు, ప్రతి ఒక్కరికి 500 రూపాయల చోప్పున పెన్షన్ ఇస్తున్నానన్నారు. తనవంతు బాధ్యతగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నానన్నారు. నేను పుట్టిన ఊరికి నావంతు సహకారం అందించడం ఎంతో సంతోషాన్ని ఇస్తాయన్నారు. నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## చిన్నప్పటి నుంచి క్రీడల్లో పాల్గొనాలి : రూపారెడ్డి





రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 10/ అక్షరం న్యూస్ : విద్యార్థులు చిన్నప్పటి నుంచి క్రీడలు ఆడుతూ క్రీడా పోటీల్లో పాల్గొనాలని మణికొండ మహిళా విభాగం అధ్యక్షురాలు పట్లోళ్ల రూపా రెడ్డి అన్నారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పుప్పాలగూడ సాయిపల్లవి ఇంటర్ నేషనల్ స్కూల్ లో ప్రిన్సిపల్ సౌమ్య ఆధ్వర్యంలో స్పోర్ట్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రూపారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతువిద్యార్థులు చిన్ననాటి నుంచి అన్ని రంగాలలో పాలుపంచుకోవాలని మణికొండ మున్సిపల్ మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి వెల్లడించారు. మణికొండ మున్సిపాలిటీ పుప్పాలగూడ సాయి పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్లో స్పోర్ట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. అత్యంత వైభవంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆస్కార్ అవార్డు విన్నర్ కబిల్ రఫీ, స్కూల్ ప్రిన్సిపల్ సౌమ్యలతో కలిసి పాల్గొని జ్యోతిప్రజ్వాలన చేసి స్పోర్ట్స్ డేను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పలు క్రీడాపోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు, ట్రోఫీలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులను చిన్ననాటి నుంచే అన్ని రంగాలలో ప్రోత్సహించాలన్నారు. చదువుతో పాటు క్రీడల్లో తగిన శిక్షణ అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థులను ఎప్పటికప్పుడు ప్రోత్సహించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దళారి మూవీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, ఆస్కార్ అవార్డు గ్రహీత కబీల్ రఫీ, స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ మహానంది అవార్డు అందుకున్న సోన్నాయిల భరత్



కరీంనగర్/ చిగురు మామిడి/ డిసెంబర్ 10 (అక్షరం న్యూస్)

హైదరాబాద్ ఈస్ట్ ఆనంద్బాగ్లో నిర్వహించిన మహానంది పురస్కార మహోత్సవ కార్యక్రమం విస్థం ఛారిటీ వారి ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ జిల్లా ఎ.న్.ఎస్ ట్వంటీ ఫోర్ టివి వారు, సామాజిక, రాజకీయ, కళా సేవ రంగాలలో సేవ అందించి నందుకుగాను, అవార్డులను అందజేయడం జరిగింది. అందులో భాగంగా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన సన్నాయిల భరత్ కు ఉత్తమ సేవలను గుర్తించి, వరంగల్ వారి సౌజన్యంతో కాకతీయ వైభవంతో మహానంది పురస్కారం, జాతీయ అవార్డ్ ను అందించారు. ఈ కార్యక్రమంలోట్వంటీ ఫోర్ టీవీ ఎండీ నాగరాజు, రవీంద్ర ఆచార్యులు, ఆమని, చింతపట్ల వెంకటచారి, వనపర్తి పద్మవతి, రామకృష్ణా, రవి కాంత్, చింతల శ్రీనివాస్, కిరణ్, ఎస్ఎస్ ఆర్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు...

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపిన మణికొండ నాయకులు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / డిసెంబర్ 10/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొందిన ప్రకాష్ గౌడ్‌ను ఆదివారం మణికొండ మున్సిపాలిటీ నాయకులు, కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మణికొండ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధికి మరింత చొరవతో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి రాఘవేందర్, గుట్టమిది నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు



ఓదెల/ పెద్దపల్లి డిసెంబర్ 10

(అక్షరం న్యూస్) ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచి ప్రమాణ స్వీకారం చేసి తొలిసారి నియోజకవర్గానికి వస్తున్న ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికేందుకు భారీ ఎత్తున తరలి వెళ్లిన ఓదెల మండల కాంగ్రెస్ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున తరలివెళ్లి ఎమ్మెల్యే విజయ రమణారావుకు స్వాగతం పలికి రాలి కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉద్యమకారుల ఫోరం జిల్లా కన్వీనర్ గుండేటి ఐలయ్య యాదవ్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగపురి రవి చింతం కుమారస్వామి పిట్టల నరసింహ తీర్థాల వీరన్న తోపాటు భారీగా కాంగ్రెస్ కార్యకర్తలు హాజరయ్యారు

## జాతీయ సాహితి పురస్కారం అందుకున్న ఓజ్జా శ్రీనివాస్ యాదవ్



ఓదెల/ పెద్దపల్లి డిసెంబర్ 10(అక్షరం న్యూస్) ఓదెల మండలం లోని అబ్బిడిపల్లి గ్రామ సర్పంచ్ ఒజ్జా కొమల శీ నివాస్ యాదవు తెలుగు వెలుగు జాతీయ సేవ సాహితి పురస్కార అవార్డు అందుకున్నారు ఆదివారం విజయవాడలో జరిగిన జాతీయ సాంస్కృతిక సంగీత నృత్య సమ్మేళనంలో తెలుగు వెలుగు సంస్థ చైర్మన్ రాజు చేతుల మీదుగా శ్రీనివాస్ అవార్డు అందుకున్నారు గ్రామంలో అనేక స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు అదేవిధంగా ఇటీవల తమ గ్రామాన్ని అవయవ శరీర దానానికి గ్రామపంచాయతీ తీర్మానం చేసి జిల్లా కలెక్టర్ కు తీర్మానం కాఫీ అందించి చరిత్ర సృష్టించిన సంగతి తెలిసింది ఇలాంటి సేవ కార్యక్రమాలు చేసినందుకు ఈ అవార్డు అందించారు ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ అవార్డు అందుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని అదేవిధంగా గ్రామంలో కాకుండా మండలంలో కూడా చాలా సేవా కార్యక్రమాలు చేస్తానని సేవ చేయడంలో ఉన్న ఆనందం ఇంకా దేనిలో లేదని సంతోషం వ్యక్తం చేశారు ఇలాంటి అవార్డు అందుకోవడంతో ఇంకింత ఉత్సాహంతో స్వచ్ఛంద సేవా కార్యక్రమం నిర్వహిస్తానని శ్రీనివాస్ అన్నారు.

## కవ్వంపల్లికి శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ నాయకులు



చిగురుమామిడి డిసెంబర్ 10, 2023: కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ మానకొండూర్ శాసనసభ్యులుగా విజయం సాధించి ఆదివారం రోజున విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో భాగంగా కొత్తపల్లి స్టేజ్ వద్ద చిగురుమామిడి జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు పుష్ప గుచ్చం అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియాజేశారు. వీరి వెంట జిల్లా అధికారప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, డిసిసి అధికారప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత, మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గునుకుల రాజేశ్వర్ రెడ్డి, ములుకనూర్ అధ్యక్షుడు పూదరి వేణుగోపాల్, కాటం సంపత్ రెడ్డి, కాటం సంజీవరెడ్డి, సాంబారి బాబు తదితరులు పాల్గొన్నారు.

# గో - గోవింద కల్పవృక్ష నారసింహ దర్శనం కొరకు పోటెత్తిన భక్త జనం

- ఐదు రోజుల పాటు అంగరంగ వైభవంగా సాగిన గో - గోవింద కల్పవృక్ష నారాసింహ సాలగ్రామ ప్రారంభోత్సవ వేడుకలు.
- భక్తులరాకతో జనసంద్రగా మారిన భద్రగిరి.
- కల్పవృక్ష నారసింహమూర్తికి ముడుపులు కట్టి పూజలు చేసిన భక్తులు.



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ డిసెంబర్ 10/ అక్షరం న్యూస్ : శ్రీనృసింహ సేవా వాహిని ఆధ్వర్యంలో గత 5 రోజులుగా గో - గోవింద కల్ప వృక్ష నారసింహ సాలగ్రామ ఆశ్రమం ప్రారంభోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నృసింహ సేవా వాహిని ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు డా.కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ గోవుని గోవిందున్న ఏక కాలంలో దర్శిస్తే ఎంతో పుణ్యం కలుగుతుందని అటువంటి గో గోవింద కల్పవృక్ష నారసింహ ఆశ్రమాన్ని భద్రాద్రి దివ్యక్షేత్రం లో నిర్మాణం చేయడం చాలా ఆనందం గా ఉన్నదని,భక్తుల సౌకర్యార్థం శ్రీనృసింహ నిత్యాన్న ప్రసాద నిలయం ద్వారా ప్రతి నిత్యం సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ప్రతినిత్యం నృసింహ సేవా వాహిని ద్వారా అన్న ప్రసాదాన్ని అందించడం మా నృసింహ భక్త కుటుంబం పూర్వజన్మ సుకృతమని అన్నారు. కల్పవృక్ష నారసింహ సాలగ్రామ తీర్థం తీసుకోవడం వలన అనేక రుగ్మతలను నివారిస్తుందని భక్తుల విశ్వాసం,అలానే ఆర్థిక సమస్యలు సంతాన సమస్యలతో బాధపడుతున్న వారు నారసింహసాల గ్రామానికి ముడుపులు కట్టుకోవడానికి సుదూర ప్రాంతాల నుండి ఎంతో మంది రావడం చాలా ఆనందం గా ఉన్నదని అన్నారు.గత ఐదు రోజులుగా సుదర్శన హెూమం, లక్ష్మీనారసింహ హెూమం, మహా లక్ష్మిహెూమం నిర్వహించడం జరిగినది తధనంతరం లక్ష్మీనారసింహునికి కళ్యాణం జరిపించడం తో పాటు విశేష పూజాది కార్యక్రమాలను నిర్వహించి స్వామి వారి దర్శనం కొరకు వచ్చిన వారికి అన్నప్రసాద వితరణ అందజేశామని అన్నారు.గో గోవింద దర్శనం అందరికి కలగాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు.ఈ కార్యక్రమం లో సంస్థ వ్యవస్థాపకులు, డా. కృష్ణ చైతన్య స్వామి, వేద పండితులు శ్రీనివాస శర్మ, నవీన్ శర్మ, పవన్ కుమార్ శర్మ భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు లోక కళ్యాణార్థం ప్రత్యేక పూజలు







- లోక కళ్యాణార్థం,దేశం సుభిక్షంగా వర్ధిల్లాలని కాంక్షిస్తూ, కేసీఆర్ త్వరితగతిన కోలుకోవాలి ఆకాంక్షిస్తూ ఎంపీ రవిచంద్ర ప్రత్యేక పూజలు..
- శ్రీనగర్ కాలనీ శ్రీవెంకటేశ్వర స్వామి సన్నిధిలో శ్రీసత్యనారాయణ స్వామి వ్రతం జరిపించిన వద్దిరాజు,గంగుల కుటుంబీకులు...

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 10 (అక్షరంన్యూస్)

తమ గోత్రనామాలతో నాగదేవత,శ్రీఆంజనేయ శ్రీవెంకటేశ్వర స్వాములకు ప్రత్యేక పూజలు చేసిన వద్దిరాజు, గంగుల కుటుంబ సభ్యులురాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర లోక కళ్యాణార్థం, దేశం సుభిక్షంగా వర్ధిల్లాలని కాంక్షిస్తూ, ప్రమాదవశాత్తు గాయపడి శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తి చేసుకున్న తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు కే.చంద్రశేఖర రావు త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు చేశారు.నగరంలోని శ్రీనగర్ కాలనీ శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ఉదయం వద్దిరాజు, గంగుల కుటుంబీకులు శ్రీసత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఘనంగా జరిపించారు.సుమారు మూడు గంటల పాటు జరిపించిన ఈ వ్రతంలో వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మీ, వద్దిరాజు వెంకటేశ్వర్లు-ఉమామహేశ్వరి, వద్దిరాజు నిఖిల్ చంద్ర-అనీల, గంగుల సందీప్-డాక్టర్ గంగాభవాని దంపతులు భక్తిప్రపత్తులతో పాల్గొన్నారు.అంతకుముందు వారు ఆలయ ప్రాంగణంలోని నాగదేవత, శ్రీఆంజనేయ, శ్రీవెంకటేశ్వర,అయ్యప్ప స్వాములకు తమ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేశారు.ఈ వ్రతం, పూజల్లో వద్దిరాజు నాగరాజు, వద్దిరాజు శివ ప్రీతమ్, వద్దిరాజు గిరినందన్,గంగుల సనవ్,గంగుల సౌరవ్, వద్దిరాజు సహస్రిక తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వేద పండితులు వీరికి పూలమాలలు,కండువాలు వేసి ఆశీర్వచనాలు పలికారు, స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# వైరా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముగ్గురు మంత్రులకు ఘన స్వాగతం పలికిన వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్..

## కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు..

ఖమ్మం/ వైరా డిసెంబర్ 10 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలో

ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనకు వచ్చిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వైరా రింగ్ రోడ్ సెంటర్లో ముగ్గురు మంత్రులకు ఘన స్వాగతం పలికి గజమాలతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి వచ్చేందుకు కృషి చేసిన కార్యకర్తలకు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో మరింత ఉత్సాహంతో కార్యకర్తలు పని చేయాలని కోరారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్,జిల్లా నాయకులు బొర్రా రాజశేఖర్,మునిసిపల్ చైర్మన్ సూతకాని జైపాల్,



మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి రెడ్డి, దార్న శేఖర్, ఏదునూరి సీతారాములు, పణితి సైదులు, పనిథి శ్రీను తదితరులు పాల్గొన్నారు.





# ఆరు లో రెండు గ్యారంటీల అమలుకు శ్రీకారం

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/డిసెంబర్ 10/అక్షరం న్యూస్:తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రె స్ ప్రభుత్వం కొలువుదీరిన అనంతరంఆరు గ్యారెంటీలలో భాగంగారెండు గ్యారెంటీల ను రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం ఎల్లా రెడ్డి పట్టణ కేంద్రంలో రెండు గ్యారెంటీలను ప్రారంభించారు ఆదివారం తహసీల్ కార్యాలయ ఆవరణలో ఆర్ డి ఓ ప్రభాకర్ డి ప్యూటీ డిఎంహెచ్ ఓ శోభారాణి డి.ఎస్.పి శ్రీనివాసులు లింగంపేట జెడ్పిటిసి శ్రీలత సంతోష్ రెడ్డి ల చేతుల మీదుగా ఆడవారి కి ఉచిత బస్సు సౌకర్య పథకం ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ మాట్లాడుతూ ఆరో గ్యశ్రీ పథకంలో 1672 రోగాలకు సంబంధించిన వాటికి ఈ పథకం వర్తింపజేస్తుందని తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకం ద్వారా రెండులక్షల రూపాయ లు ఉండేదని తెరాస ప్రభుత్వ హయాంలో 5 లక్షల రూపాయలు నేడు కాంగ్రెస్ ప్రభు త్వ ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 10 లక్షల రూపాయల ఆరోగ్య శ్రీ ప థకాన్ని ప్రారంభించారని, తెల్ల రేషన్ కార్డు ఉన్న వారు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా లబ్ధి పొందవచ్చునని తెలిపారు. అనంతరం లింగంపేట జడ్పిటిసి శ్రీలత సంతోష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, నేడు ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఎంతో మంది పేద ప్రజలకు లబ్ధి చేకోరుతుందని అన్నారు. అలాగే ఉచిత బస్సు ప్రయాణం మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం తలపెట్టిన గొప్ప సంకల్పమని తెలిపారు.ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలలో భాగంగా రెండు గ్యారెంటీ పథకాలను రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించబడ్డాయని మిగిలిన పథకాలను కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి వంద రోజులలోపు అమలుచేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మాజీ జె డ్పిటిసిలు గయాజుద్దీన్, చినబాలి సామేల్ నాగిరెడ్డిపేట ఎంపీపీ రాజదాస్, మాజీ ఎం పీటీసీ మైనారిటీ నాయకుడు శకావత్ అలీ అబ్దుల్ వహీద్ మాజీ వ్యవసాయ మార్కె ట్ కమిటీ చైర్మన్ వెంకటరెడ్డి, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, చెన్న లక్ష్మణ్, మంచిర్యాల విద్యాసాగర్ కురుమ సాయి బాబా తదితరులు లింగంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ ఆసు పత్రి వైద్యులు సిబ్బంది మత్తమాల పిహెచ్ సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టిపిసి ఎఫ్ సి క్రాస్ రోడ్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్





జ్యోతి నగర్ డిసెంబర్ 10 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం ఎమ్మెల్యే గా అఖండ విజయం సాధించి శనివారం రోజున అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేసి మొట్టమొదటి సారిగా రామగుండం కు వస్తున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి ఆదివారం ఎన్టిపిసి వద్ద ఘన స్వాగతం లభించింది. కాంగ్రెస్ నాయకులు ఆసఫ్ పాషా మడిపెల్లి మల్లేష్ ఆధ్వర్యంలో ఎఫ్సీఐ క్రాస్ రోడ్ లోని అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి అనంతరం పూలమాల వేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వెంగల పద్మ బాపు. చిలుముల రాజ్ కుమార్ వివిధ డివిజన్లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కళ్యాణ్ ఈదునూరి మల్లేష్ భరత్ గౌడ్ అబ్దుల్లా రవి హనుమ భద్రయ్య మహేశ్వర్ రెడ్డి సాగి శంకర్రావు సరిత భాగ్య కతిజ గోవర్ధన్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి మేకల కొమరయ్య.మహమ్మద్ తోపిక్. క్రాస్ రోడ్ ఆటో యూనియన్ నాయకులు ఏళ్లే శ్రీనివాస్.మహమ్మద్ తాజ్.సోషల్ మీడియా నాయకులు చిలుముల మహేష్. తో పాటు డివిజన్ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు




## డాక్టర్ ఎం.ఎఫ్. గోపీనాథ్ తదితరులపై పెట్టిన 'ఉపా' చట్టాన్ని, ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్, వామపక్షాల, ప్రజా సంఘాలపై పెట్టిన కేసులన్నింటిని జిల్లా మంత్రులు రద్దు చేయించాలి...

**సిపియం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 10 (అక్షరంన్యూస్)

భారత్ బచావో వేదికలో పనిచేస్తున్న ప్రముఖ వైద్యుడు డా"ఎం.ఎఫ్. గోపీనాథ్, గాదె ఇన్నయ్య, జంజర్ల రమేష్ తదితరులపై బిజెపి%--%బిఆర్ఎస్ ప్రభుత్వాలు పెట్టిన ఉపా చట్టాన్ని ఉపసంహరించాలని నూతన కాంగ్రెస్ ప్రభుత్వానికి సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఆదివారం నాడు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన ఖమ్మం నియోజకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 2014 నుండి ఖమ్మం జిల్లాలో ప్రతిపక్షాలు, ప్రజా సంఘాల నాయకులపై అక్రమ కేసులు బనాయించబడ్డాయని చెప్పారు. శాంతియుతంగా, చట్టబద్ధంగా జరిపిన ఉద్యమాలపైన బిఆర్ఎస్ ప్రభుత్వం కేసులు బనాయించిందని, ఆర్టీసి కార్మికుల సమ్మె, ఎన్.ఆర్.సి., సిఎఎ లకు నిరసన, కరోనా సహాయక చర్యల కోసం, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, మున్సిపల్ కార్మికులకు మద్దతు కార్యక్రమాలపై కేసులు పెట్టారన్నారు. ఈ సందర్భంగా వామపక్షాలు, కాంగ్రెస్, ప్రజా సంఘాల, కార్మిక సంఘాల నాయకులపై డజన్ల కొద్దీ కేసులు అక్రమంగా బనాయించారని గుర్తు చేశారు. ఖమ్మం జిల్లా నుండి రాష్ట్ర మంత్రివర్గంలో ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని ఈ అక్రమ కేసులన్నింటిని ఉపసంహరింపచేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్షాలపైన, ప్రభుత్వాన్ని ప్రశ్నించిన పౌరులపైన పెట్టిన అన్ని కేసుల్ని రద్దుచేసి ప్రజాస్వామ్య సాంప్రదాయానికి పెద్దపీట వేయాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా నాయకులు వై.విక్రం, యర్రా శ్రీనివాసరావు, ఎం.ఎ.జబ్బార్, నవీన్‌రెడ్డి, షేక్ మీరాసాహెబ్, దొంగల తిరుపతిరావు తదితర నాయకులు పాల్గొన్నారు.





## గురువు అనుగ్రహం ఉంటే అంత శుభమే..

**హస్త సాముద్రిక సామ్రాట్ , అమరావతి సిద్ధాంతి డాక్టర్ మాచిరాజు వేణుగోపాలు..**

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 10 (అక్షరంన్యూస్)

ఖమ్మం : శ్రీ సాయి భజన మండలి సిల్వర్

జూబ్లీ (25వ) వార్షికోత్సవ వేడుకలను వెంకటలక్ష్మి టాకీస్ రోడ్ వాసవీ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హస్త సాముద్రిక సామ్రాట్ , అమరావతి సిద్ధాంతి డాక్టర్ మాచిరాజు వేణుగోపాలు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడారు . సాయినాథుని అనుగ్రహం ఉంటే తలపెట్టిన ఏ పనైనా ఏటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా పూర్తి అవుతాయని సాయి అంటే గురువు అలాంటి గురు అనుగ్రహం మనపై ఉండాలంటే నిత్యం సాయినాథుని ఆరాధిస్తూ ఉండాలని ఈ భజన మండలికి సాయినాథుని పేరు పెట్టడం చాలా విశేషమని ఈ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించడం చాలా సంతోషకరమని ఆ సాయినాథుడే నన్ను మీ మధ్యలోకి తీసుకొచ్చి సాయినాథుని ప్రవచనాలు ప్రచారింప చేశారన్నారు . సాయినాథుని నిత్యం పూజించే భక్తులకు ఎల్లవేళలా బాబావారు తోడుగా ఉంటారని గురు యొక్క అనుగ్రహం ఏ శిష్యుడి మీద పడుతుందో ఆ శిష్యుడు ఈ ప్రపంచంలో దేనినైనా సాధిస్తారని అన్నారు . దత్తాత్రేయ గురు చరిత్ర మరియు సాయిబాబా జీవిత చరిత్రను చదివిన జన్మజన్మల పాపలకు ప్రక్షాళన కలుగుతుందని అంత గొప్పది గురుతత్వం . గురువు అనుగ్రహం ఉంటే అంత శుభమే కలుగుతుందన్నారు . ఈ కార్యక్రమంలో సాయి భజన మండలి అధ్యక్షులు గన్నవరపు నాగేశ్వరరావు , వేములపల్లి వెంకటేశ్వరరావు , కటకం చిన్న బాబు , చెరుకురి కృష్ణమూర్తి , చిన్ని కృష్ణారావు , అరవపల్లి నిరంజన్ , పసుమర్తి లక్ష్మణరావు , కోదుమూరి మధుసూదన్ , దమ్మాలపాటి సుధాకర్, చెన్న ప్రసాద్ , ఇంకా వివిధ దేవాలయాల చైర్మన్లు మరియు పుర ప్రముఖులు కార్పొరేటర్లు భక్తులు ధ్యాన మండలి సభ్యులు విష్ణు సహస్ర బ్యాచ్ సభ్యులు సత్యసాయి సేవా సమితి సభ్యులు అందరూ కలిసి 2500 మందికి పైగా పాల్గొన్నారు .

# ఎమ్మెల్యే మాలోతు రాం దాస్ కు ఘన స్వాగతం పలికిన.. వైరా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు..









- **మహాలక్ష్మి పథకం, రాజీవ్ ఆరోగ్యశ్రీ 10 లక్షల పథకమును ప్రారంభించిన ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్.. అడిషనల్ కలెక్టర్ సత్య ప్రసాద్**

ఖమ్మం/ వైరా డిసెంబర్ 10 (అక్షరంన్యూస్)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బడుగు బలహీన వర్గాల సంక్షేమ మే

ధ్యేయంగా పనిచేస్తున్నారని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రం ఆర్టీసీ బస్టాండ్ లో మహిళలకు ఉచిత బస్సు సర్వీసు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ పది లక్షల పథకం ను ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అడిషనల్ కలెక్టర్ సత్య ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహాలక్ష్మి పథకం మహిళల ఉచిత బస్సు సర్వీస్ ప్రారంభించి మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలలో మొదటి దశగా జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు శ్రీమతి సోనియా గాంధీ ప్రకటించిన మహాలక్ష్మి పథకం మహిళల ఉచిత బస్సు సర్వీస్ రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద 10 లక్షల రూపాయల ఆరోగ్య భీమా పథకం ప్రకటించి పేద ప్రజల హృదయాలలో నిలిచిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారాధ్యంలో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృత నిశ్చయంతో ఉందని అన్నారు రాబోయే రోజుల్లో నియోజకవర్గంలో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలు సంక్షేమం బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. ఎమ్మెల్యే మాలోతు రాందాస్ అసెంబ్లీలో ప్రమాణస్వీకారం చేసి మొదటిసారి వైరా నియోజకవర్గ కేంద్రానికి వచ్చిన సందర్భంగా అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వైరా పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బొర్రా రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నరసింహారెడ్డి, దార్నా శేఖర్, ఏదునూరి సీతారాములు, పణితి సైదులు, పనితి శ్రీను, పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హామీలు అన్నీ అమలు చేస్తాం



- **ఆరు గ్యారెంటీలలో రెండు పథకాలు అమలు చేశాము**
- **మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు దశలవారీగా అమలు చేస్తాం**
- **ప్రభుత్వం ఏర్పడి రెండు రోజులే అవుతుంది**
- **హరీష్ రావు మాటలను ఖండించిన కేకే**

**రాజన్న సిరిసిల్ల బ్యూరో/డిసెంబర్ -10 (అక్షరం న్యూస్):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్త ప్రభుత్వం కొలువుధీరిన తర్వాత ఏవైతే ఎన్నికలలో ఇచ్చినటువంటి 6 గ్యారెంటీలు ఉన్నాయో ఆ 6 గ్యారంటీల్లో భాగంగా శనివారం సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా రెండు పథకాలను అమలు చేయడానికి శ్రీకారం చుట్టడం జరిగిందని సిరిసిల్ల నియోజకవర్గ ఇంఛార్జీ కేకే మహేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం సిరిసిల్ల పట్టణములో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షలకు పెంచుతూ తెలంగాణ ప్రజలకు వర్తింపజేశారన్నారు. శనివారం నుండే పలు ఆసుపత్రుల్లో ఎవరైతే అర్హత ఉందో అందరికీ ఇది అమల్లోకి వచ్చిందన్నారు. అదే మాదిరిగా తెలంగాణ ఆడపడుచులకు మహాలక్ష్మి పథకం కింద తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్ ప్రయాణము చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారన్నారు. ఈ పథకాల అమలు చూసిన తర్వాత బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావుకు చెమటలు పట్టాయని, వారి హయాంలో రాష్ట్ర ఖజానాను దివాళ చేశారన్నారు, అందుకే 6 గ్యారంటీల అమలు సాధ్యం కాదని హరీష్ రావు అనుకున్నారు. ఊహించని విధంగా పథకాలను అమలు చేస్తుంటే వారికి వణుకు మొదలైంది అన్నారు. వాళ్ళ పార్టీ ఉనికి ఎక్కడ ప్రశ్నార్ధకమవుతుందోనని భయంతో లేనిపోని విమర్శలు చేయడం మొదలు పెట్టారన్నారు. మాట్లాడిన మాటలు, ఉచిత సలహాలు ఇచ్చే విధంగా హరీష్ రావు మాట్లాడుతున్నారని, వారి సలహాలు తీసుకునే పరిస్థితిలో మా ప్రభుత్వం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతులకు, మైనార్టీలకు అన్ని వర్గాలకు అండగా ఉండే పార్టీ అని భారత దేశ చరిత్ర చెప్తుందన్నారు. బ్యాంకుల జాతీయకరణ నుండి పేద ప్రజలు ఎవరైతే ఉన్నారో వారికి పనికి ఆహార పథకం కాంగ్రెస్ పార్టీ ఆవిష్కరించి ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. అంతేకాకుండా రైతులకు రైతు భరోసా కింద ఎకరానికి రు.7,500 ఇచ్చే శక్తి ఉందని రెండు దపాలకు రు15000 వేలు అందజేస్తామన్నారు. దీంతోపాటు రైతు భరోసా కల్పిస్తూ రెండు లక్షల రుణమాఫీ చేస్తూ, రైతు అనే వ్యక్తి వడ్డీ వ్యాపారి చేతుల్లోకి వెళ్లకూడదని వడ్డీ లేని రుణం కింద మూడు లక్షల రూపాయలను కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందన్నారు. తూచా తప్పకుండా సరైన సమయంలో ఇచ్చినటువంటి హామీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండు రోజులు కాకముందే బీఆర్ఎస్ విమర్శ సరైంది కాదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన హామీలు నిరుద్యోగ భృతి, దళితులకు మూడెకరాల భూమి, ఇంటికొక ఉద్యోగము మాటల్లోనే ఉన్నాయని, ప్రశ్నించే అర్హత మీకు లేదన్నారు. దీనితోపాటు సూచించే అధికారం కూడా లేదన్నారు. ఇలాంటి మాటలు మానుకోవాలని వారు సూచించారు. రాష్ట్ర ఆర్థిక శాఖను దివాళి తీయించి రాష్ట్ర ఖజానాను తాకట్టు పెట్టిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వందేనని అన్నారు. ప్రతి వ్యక్తి పైన, పుట్టే బాబు పైన కూడా రు. 1,50,000 అప్పు చేసిన ఘనత వీరికి దక్కుతుందన్నారు. మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణలో ఐదు లక్షల కోట్ల అప్పుకు తీసుకొచ్చారన్నారు. మేము వనరులు సమకూర్చుకొని సరైన సమయంలో రైతులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా రైతు భరోసా కొనసాగిస్తామన్నారు. ఎన్నికల సమయంలో రైతుబంధు ఇస్తామని ప్రగల్బాలు పలికి ఇచ్చేందుకు ఖజానా ఖాళీగా ఉండటంతో ఎన్నికల నిబంధన ఉల్లంఘిస్తూ టింగ్ టింగ్ అని సభలో చెప్పి రైతులకు రైతుబంధు ఇచ్చే ఇష్టం లేక ఆపింది బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. తప్పకుండా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో పాటు మేనిఫెస్టోలు ఇచ్చిన హామీలు అన్ని అమలు చేసి తీరుతామన్నారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని పేదలందరికీ ఉచితంగా కార్పొరేట్ వైద్యం...








**రాజీవ్ ఆరోగ్య శ్రీ పోస్టర్ ఆవిష్కరణ లో డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు పొంగులేటి, తుమ్మల..**

ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 10 (అక్షరంన్యూస్)

కూసుమంచి :రాష్ట్రంలోని పేదలందరికీ ఉచితంగా కార్పొరేట్ వైద్యం తో పాటు అన్ని రాజీవ్ ఆరోగ్యశ్రీ ఏంపానల్డ్ ఆసుపత్రిలో తక్షణమే అమలు చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి, పాలేరు ఎమ్మెల్యే పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కూసుమంచి మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాల నందు రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సాయం రూ.10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పోస్టర్ ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో రెండు గ్యారెంటీలను అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే అమలు చేశామన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని అమలు చేయడం జరిగిందన్నారు. దీనిని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారని పేర్కొన్నారు. అదేవిధంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ఐదు లక్షల నుంచి 10 లక్షల వరకు పెంచి అమలు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీల వాగ్దానంలో మిగతా గ్యారెంటీలను రాబోయే రోజుల్లో పూర్తిస్థాయిలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, సీపీ విష్ణు ఎస్ వారియర్, డీఎంహెచ్వో మాలతి, మండల వైద్యాధికారి కిషోర్, ఎంపిడివో రమాదేవి, తహసీల్దార్ సంపత్ కుమార్, ఎంపివో రామచంద్రరావు, స్థానిక సర్పంచ్ చెన్న మోహన్ రావు, కూసుమంచి ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రావు తదితరులు ఉన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై 18 , 19 తేదీల్లో ఛలో ఢిల్లీ..

**తెలంగాణ మాదిగ జెఏసి వ్యవస్థాపక అధ్యక్షుడు పిడమర్తి రవి**

**మాదిగ రాజకీయ పోరాట వేదిక రాష్ట్ర చైర్మన్ వక్కలగడ్డ సోమ చంద్రశేఖర్**



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 10 (అక్షరంన్యూస్)

ఖమ్మం : ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 18, 19 తేదీల్లో ఛలో ఢిల్లీకి కార్యక్రమానికి పిలుపునిస్తున్నట్లు తెలంగాణ మాదిగ జెఏసి వ్యవస్థాపక అధ్యక్షుడు పిడమర్తి రవి , మాదిగ రాజకీయ పోరాట వేదిక రాష్ట్ర చైర్మన్ వక్కలగడ్డ సోమ చంద్రశేఖర్ పేర్కొన్నారు . ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం సాయంత్రం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై ప్రధాని మోడీ ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు . ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు .18 , 19 తేదీల్లో జంతర్‌మంతర్ వద్ద జరిగే ధర్నా కార్యక్రమానికి మాదిగ సోదరులు భారీగా తరలి రావాలని కోరారు. ఎస్సీల రిజర్వేషన్‌ను 20 శాతానికి పెంచాలని , అందులో మాదిగలకు 12 శాతం కేటాయించాలని డిమాండ్ చేశారు . తెలంగాణ రాష్ట్రంలో అతి పెద్ద కమ్యూనిటీగా ఉన్న మాదిగ కులానికి ఉప ముఖ్యమంత్రి పదవిని ఇవ్వాలని కోరారు.

ఈ సమావేశంలో మాదిగ జెఏసి జిల్లా అధ్యక్షుడు నెమలి కిషోర్ , ప్రధాన కార్యదర్శి మాతంగి అనిల్ కుమార్ , నాయకులు నామవరపు ఈశ్వర్ , సిద్దాల తిరుమలరావు , నీరుడు గోపాలకృష్ణ , బొల్లం కళ్యాణ్ , మనోహర్ , రాజా , అంబేద్కర్ , కొమ్ము విజేత తదితరులు పాల్గొన్నారు.

## రజినీ 170 సినిమా టైటిల్ ఆయన పుట్టినరోజే లాంచ్?



హైదరాబాద్, డిసెంబర్ 10 (అక్షరంన్యూస్) జైలర్ వంటి బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత సూపర్‌స్టార్ రజినీకాంత్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడు. ఇప్పటికే తలైవా 170తో రజినీ బిజీగా ఉన్నాడని తెలిసిందే. జై భీమ్ ఫేం టీజే జ్ఞానవేళ్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుబాస్కరన్ నిర్మిస్తున్న ఈ మూవీలో బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. తాజాగా ఈ సినిమా నుంచి ఒక సాలిడ్ న్యూస్ బయటకు వచ్చింది. ఈ సినిమా టైటిల్‌ను రజినీకాంత్ పుట్టినరోజు సందర్భంగా డిసెంబర్ 12న లాంఛ్ చేయనున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. యథార్థ సంఘటనల ఆధారంగా అల్లుకున్న ఆసక్తికర కథాంశంతో ఈ చిత్రం రూపొందుతోంది. ఇందులో రజనీ బూటకపు ఎన్‌కౌంటర్లకు వ్యతిరేకంగా పోరాడే పోలీసు అధికారిగా కనిపించనున్నట్లు సమాచారం. ఈ మూవీలో గురు ఫేం రితికా సింగ్ వన్ ఆఫ్ ది ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. ఈ చిత్రంలో రానా దగ్గుబాటి, ఫహద్ ఫాసిల్, మంజువారియర్, దుషారా విజయన్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తలైవా 170 మూవీ 2024లో థియేటర్లలో సందడి చేయనుంది. జైభీమ్ లాంటి సామాజిక సందేశాన్ని అద్భుతంగా ఆవిష్కరించిన జ్ఞానవేళ్ సిల్వర్ స్క్రీన్‌పై తలైవాను ఎలా చూపించబోతున్నాడని ఎక్జయిటింగ్‌గా ఎదురుచూ స్తున్నారు సినీ జనాలు. రజినీకాంత్ మరోవైపు కూతురు ఐశ్వర్య రజినీకాంత్ దర్శకత్వంలో లాల్‌సలామ్‌లో కూడా నటిస్తుండగా.. షూటింగ్ పూర్తయింది. ఈ మూవీ పొంగళ్ 2024 కానుకగా విడుదల కానుంది. రజినీకాంత్ దీంతోపాటు స్టార్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో తలైవా 171 కు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఖైదీ, విక్రమ్ లాంటి బ్లాక్ బస్టర్ చిత్రాలను ఇండస్ట్రీకి అందించిన లోకేశ్ కనగరాజ్-రజినీకాంత్ కాంబోలో రాబోతున్న ఈ సినిమా ఎలా ఉండబోతుం దోనని అంతా ఎక్జయిటింగ్‌గా చర్చించుకుంటున్నారు.

# డిప్యూటీ సీఎం భట్టి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలకు ఘన స్వాగతం...

- **నాయకన్ గూడెం వద్ద భారీ గజమాలతో అమాత్యులకు సాదర స్వాగతం..**
- **ఉమ్మడి జిల్లా నుంచి వేలాదిగా తరలి వచ్చిన కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు..**
- **ప్రచారరథం పై ప్రజానీకానికి అభివాదం చేస్తూ ముందుకు సాగిన అమాత్యులు..**

ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 10 (అక్షరంన్యూస్)

కూసుమంచి: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ముగ్గురు

కీలక నేతలు మంత్రుల హోదాలో తొలిసారి ఖమ్మం జిల్లాకు వచ్చారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రమాణ స్వీకారం తర్వాత తొలిసారి ఖమ్మం రావడంతో కూసుమంచి మండలం నాయకన్ గూడెం వద్దకు అభిమానులు భారీగా చేరుకున్నారు. భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రులు నాయకన్ గూడెం బస్టాండ్ సెంటర్లోని గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. ప్రచార రథంలో ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, జారె ఆదినారాయణ, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ , పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గ ప్రసాద్, టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు, మద్దినేని బేబీ స్వర్ణకుమారి, తుంబూరు దయాకర్ రెడ్డి, తుమ్మల తనయుడు యుగేందర్, రామూర్తి నాయక్, రామసహాయం నరేష్ రెడ్డి , చావా శివ రామకృష్ణ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బొడ్డు బొందయ్య, కూసుమంచి మండల అధ్యక్షుడు మట్టే గురవయ్య, రూరల్ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకట్ రెడ్డి, తిరుమలాయపాలెం మండల అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్ , కూసుమంచి ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రావు, కొంగర జ్యోతిర్మయి, యర్రబోలు సూర్యనారాయణ రెడ్డి, బజ్జూరి వెంకట్ రెడ్డి, మహమ్మద్ హాఫిజుద్దీన్, ఖమ్మం జిల్లా ముఖ్య నాయకులు , కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# తల్లాడలో నూతన మంత్రులకు ఘనస్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు..


**గోపిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో**

**భారీగా చేరుకున్న నాయకులు, కార్యకర్తలు..**



ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 10 (అక్షరంన్యూస్)

ఖమ్మం నుండి భద్రాచలంకు వెళ్తున్న రాష్ట్ర నూతన మంత్రులకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తల్లాడలో ఆదివారం ఘన స్వాగతం పలికారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం నుండి భద్రాచలం వెళ్లే మార్గంలో భాగంగా తల్లాడకు చేరుకున్నారు. ఈ సందర్భంగా గోపిశెట్టి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తల్లాడ రింగురోడ్డుకు చేరుకొని నూతన మంత్రులకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి ఓపెన్ టాప్ జీవుపై ప్రజలకు అభివాదం చేస్తూ ర్యాలీగా వెళ్ళిపోయారు. ఈ సందర్భంగా నాయకులు, శాలువాలు పూలమాలలు వేసేందుకు ఎగబడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు నారపోగు వెంకట్, తుమ్మలపల్లి రమేష్, దుండేటి కేశవరెడ్డి, అక్కల హరీష్ రెడ్డి, నాయకులు కృష్ణార్జునరావు, రావుల గోపి గౌడ్, ముస్లిం మైనారిటీ నాయకులు నాగులు మీరా, షేక్. యాకుబ్ పాషా, భారీగా కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మిక సేవలో ఆత్మారాం మహరాజ్

**నేటి సమాజంలో డబ్బుల సంపాదనే ధ్యేయంగా ఎవరికి వారే తమ వృత్తులను కొనసాగిస్తున్నారు. డబ్బుకు ఇచ్చే ప్రాధాన్యత మానవ విలువలకు, దైవిక సంబంధాలకు తక్కువయ్యాయనే చెప్పవచ్చు. కానీ, ఎడపల్లి మండల కేంద్రంలోని శ్రీరామ మఠం వంశజులు, చిలుకూరు శివాలయం ప్రధాన అర్చకుడు శ్రీరామదాసి సురేశ్ ఆత్మారాం చేస్తున్న కార్యక్రమాలు ఆదర్శంగా నిలుస్తున్నాయి.**

**పురాతన ఆలయాల జీర్ణోద్ధరణ**

**హైందవ సంప్రదాయ పరిరక్షణకు కృషి**

**దాతల సహకారంతో అర్చకునిగా విశిష్ట కార్యక్రమాలు**

**ఆదర్శంగా నిలుస్తున్న శ్రీ రామదాసి సురేశ్ ఆత్మారాం మహరాజ్**



హైదరాబాద్,డిసెంబర్10 (అక్షరంన్యూస్)

నేటి సమాజంలో డబ్బుల సంపాదనే ధ్యేయంగా ఎవరికి వారే తమ వృత్తులను కొనసాగిస్తున్నారు. డబ్బుకు ఇచ్చే ప్రాధాన్యత మానవ విలువలకు, దైవిక సంబంధాలకు తక్కువయ్యాయనే చెప్పవచ్చు. కానీ, ఎడపల్లి మండల కేంద్రంలోని శ్రీరామ మఠం వంశజులు, చిలుకూరు శివాలయం ప్రధాన అర్చకుడు శ్రీరామదాసి సురేశ్ ఆత్మారాం చేస్తున్న కార్యక్రమాలు ఆదర్శంగా నిలుస్తున్నాయి.

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని శ్రీ రామమఠం వందల ఏండ్ల క్రితం సమర్థరామదాసు స్వామీజీ చేతుల మీదుగా ఏర్పాటు చేశారని ప్రాశస్త్యంలో ఉన్నది. కాగా, ఈ మఠాన్ని పట్టించుకునే వారు లేక, పలువర్గాల కలహాలతో 20 ఏండ్ల క్రితం రామదాసి కుటుంబీకులు గ్రామానికి దూరంగా వెళ్లారు. వారిలో ఒకరైన శ్రీ సురేశ్ ఆత్మారాం మహరాజ్ మఠం జీర్ణోద్ధరణకు శ్రీకారం చుట్టారు. గ్రామస్తుల సహకారం కోరుతూ తాను ఉంటున్న చిలుకూరు, హైదరాబాద్‌లోని భక్తబృందం, దాతల సహకారంతో జీర్ణోద్ధరణ చేశారు. నాటి నుంచి ఎడపల్లి మండల కేంద్రంలో శ్రీరామ నవమి నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో, వివిధ సాంస్కృతిక కార్యక్రమాల మధ్య కొనసాగుతున్నాయి.

## పలు ఆలయాల జీర్ణోద్ధరణ..

ఎడపల్లి గ్రామానికి దూరంగా వెళ్లిన రామదాసి రాజారాం మహరాజ్ కుమారుల్లో ఒకరైన శ్రీరామదాసి సురేశ్ ఆత్మారాం మహరాజ్ మొదటగా ఎడపల్లి శ్రీరామ మఠం జీర్ణోద్ధరణకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగానే ఆయన శ్రీరామ మఠాన్ని నూతనంగా నిర్మించి కార్యక్రమాలు పునఃప్రారంభించారు. ఈ దేవాలయమే కాకుండా పలు శిథిలావస్థకు చేరిన దేవాలయాలను పునర్నిర్మించారు. బోధన్– నిజామాబాద్ రహదారి పక్కన అంబం, నర్సాపూర్ గ్రామాల మధ్య ఓ చెట్టు కింద శిథిలావస్థలో ఉన్న హనుమాన్ మందిరాన్ని చూసిన ఆయన.. ఆలయ నిర్మాణానికి నడుంబిగించారు. 13ఏండ్ల క్రితం ఈ ప్రాంతంలో సుమారు రూ.25లక్షల వ్యయంతో ఆలయాన్ని నిర్మించారు. రామమందిరం, నర్సాపూర్ హనుమాన్ మందిరాల్లో పూజా కార్యక్రమాలకు అర్చకులను నియమించారు. ఇటీవలే బోధన్ పట్టణం శక్కర్‌నగర్‌లో నిజాం చక్కెర కర్మాగారం కొనసాగే కాలంలో భక్తులు, అధికారుల సహకారంతో గ్రామ దేవతలతో కూడిన త్రిశక్తి ఆలయాన్ని నిర్మించారు. కాలక్రమేనా ఆలయం శిథిలావస్థకు చేరడంతో కాలనీకి చెందిన కొందరు తమ ఆలయ జీర్ణోద్ధరణకు సురేశ్ ఆత్మారాం మహరాజ్‌ను సంప్రదించారు. ఈ విషయంపై స్పందించిన ఆయన ఆలయాన్ని పునర్నిర్మించారు. నాలుగు నెలల క్రితం ఆలయ పునః ప్రతిష్ఠాపన మహోత్సవాలను ఆయనే స్వయంగా నిర్వహించారు. పలు పురాతన ఆలయాల జీర్ణోద్ధరణకు సురేశ్ ఆత్మారాం మహరాజ్ అందించిన సేవలు విశిష్టమైనవని పలువురు అభినందిస్తున్నారు.

## స్వచ్ఛంద కార్యక్రమాలు..

ఎడపల్లి శ్రీరామ మఠం ఆధ్వర్యంలో హైందవ ధర్మ పరిరక్షణలో భాగంగా ఏటా నిజామాబాద్ పెద్ద రామమందిరం నుంచి ఎడపల్లి శ్రీ రామమఠం వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నారు. సుమారు 15 ఏండ్ల నుంచి భక్తబృందంతో కలిసి పాదయాత్రను కొనసాగిస్తున్నారు.

ఏటా పదో తరగతి విద్యార్థులకు చిలుకూరు శివయ్య అనుగ్రహం పేర పెన్నులు, పరీక్ష అట్టలు, నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్నారు.

బోధన్ పరిసర ప్రాంతాల్లో అక్బర్‌నగర్ ఆంజనేయ స్వామి ఆలయం, రుద్రూర్ శివాలయం, పోచారం నల్ల హనుమాన్ మందిరాల అభివృద్ధికి తనవంతు సేవలు అందించారు.రెండున్నర సంవత్సరాలుగా బోధన్ పరిసర ప్రాంతాల్లో దేవాదాయశాఖ పరిధిలోని లేని పలు ఆలయాల్లో దీపారాధనకు నూనె పంపిణీ చేస్తున్నారు.

# మహిళలకు ఆర్థిక భరోసా..

**మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు చేపడుతున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. గ్రామీణ ప్రాంతంలో పేదరిక నిర్మూలన కోసం చేపడుతున్న కార్యక్రమాల్లో మహిళలకు రుణాల పంపిణీ కీలకంగా మారింది. గ్రామాల్లో ఎన్నో మహిళా స్వయం సహాయక సంఘాలు, సభ్యులు బ్యాంకు లింకేజీ రుణాలతో వ్యాపారాలు ప్రారంభించుకొని ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు.**

- **మహిళలకు ఆర్థిక భరోసా..**
- **లక్ష్యం దిశగా బ్యాంకు లింకేజీ రుణాల పంపిణీ**
- **18,905 సంఘాలకు రూ.1032 కోట్లు లక్ష్యం**
- **11,031 సంఘాలకు రూ.769 కోట్ల పంపిణీ**
- **నిజామాబాద్ జిల్లాలో 74.51 శాతం లక్ష్యం పూర్తి**
- **మహిళల ఆర్థిక సాధికారతే ధ్యేయంగా ముందుకు..**



హైదరాబాద్,డిసెంబర్10 (అక్షరంన్యూస్)

మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు చేపడుతున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. గ్రామీణ ప్రాంతంలో పేదరిక నిర్మూలన కోసం చేపడుతున్న కార్యక్రమాల్లో మహిళలకు రుణాల పంపిణీ కీలకంగా మారింది. గ్రామాల్లో ఎన్నో మహిళా స్వయం సహాయక సంఘాలు, సభ్యులు బ్యాంకు లింకేజీ రుణాలతో వ్యాపారాలు ప్రారంభించుకొని ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు. రుణ పరిమితి సైతం గణనీయంగా పెంచడంతో వారికి మరింత ఆసరా అయ్యింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ సంఘాలకు రుణాల పంపిణీ జోరుగా కొనసాగుతున్నది. బ్యాంకు లింకేజీ రుణాల పంపిణీ లక్ష్యం దిశగా సాగుతున్నది. రుణ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు పెంచారు. ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలోని మొత్తం 18,905 స్వయం సహాయక సంఘాలకు రూ.1032 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యాన్ని నిర్దేశించారు.ఈ నెల 8 వ తేది నాటికే 11,031 స్వయం సహాయక సంఘాలకు రూ.769 కోట్ల 53 లక్షల రుణాలను పంపిణీ చేసి 74.51శాతం లక్ష్యాన్ని పూర్తి చేశారు.

జిల్లాలో మహిళా ఆర్థిక సాధికారత కార్యక్రమాలు జోరుగా కొనసాగుతున్నాయి. గ్రామీణ ప్రాంతంలో పేదరిక నిర్మూలన కోసం చేపడుతున్న కార్యక్రమాల్లో మహిళా ఆర్థిక సాధికారత అందేలా మహిళలకు రుణాల పంపిణీ కార్యక్రమాలు కీలకంగా మారి అందుకు తగ్గ ఫలితాలను ఇస్తున్నాయి. గ్రామాల్లో ఎన్నో మహిళా స్వయం సహాయక సంఘాలు, సభ్యులు బ్యాంకు లింకేజీ రుణాలతో వ్యాపారాలు ఏర్పాటు చేసుకొని ఆదాయ బాట పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో వారికి ఇచ్చే రుణ పరిమితి గణనీయంగా పెంచడం.. మహిళలు మంచి ఆదాయాన్ని ఇచ్చే వ్యాపారాలు చేసుకోవడానికి, ఇది వరకే వారు నిర్వహించుకుటున్న వ్యాపారాలను మరింత వృద్ధి చేసుకోవడానికి ఎంతో దోహదపడుతున్నది.ఈ క్రమంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ స్వయం సహాయక సంఘాలకు రుణాల పంపిణీ పెద్ద ఎత్తున, జోరుగా కొనసాగుతున్నది. బ్యాంకు లింకేజీ రుణాల పంపిణీ లక్ష్యం దిశగా సాగుతున్నది.

## 74.51 శాతం రుణ పంపిణీ పూర్తి

నిజామాబాద్ జిల్లాలో ఈ సారి రుణాల పంపిణీ పెద్ద ఎత్తున జరుగుతున్నది. రుణ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు పెంచడంతో జిల్లాకు భారీగా రుణ లక్ష్యం వచ్చింది. ఈ ఆర్థిక సంవత్సరంలో జిల్లాలోని మొత్తం 18,905 స్వయం సంఘాలకు రూ.1032 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యాన్ని నిర్దేశించారు. క్రమంగా 2024 మార్చి వరకు ఈ లక్ష్యాన్ని పూర్తి చేయనున్నారు. ఐకేపీ అధికారులు, సిబ్బంది, బ్యాంకులు సమన్వయంతో లక్ష్యాన్ని చక చకా పూర్తి చేస్తూ మహిళల ఆర్థిక పురోభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నారు. ఈ నెల 8 వ తేది నాటికే 11,031 స్వయం సహాయక సంఘాలకు రూ.769 కోట్ల 53 లక్షల రుణాల పంపిణీ చేసి 74.51 లక్ష్యాన్ని పూర్తి చేశారు.

## మండలాల వారీగా పూర్తయిన లక్ష్యం

జిల్లాలో మోస్రా మండలంలో 99.67 శాతం, నవీపేట్‌లో 92.38 శాతం, డిచ్‌పల్లిలో 85.96 శాతం, ఆర్మూర్‌లో 84.16 శాతం, రుద్రూర్‌లో 82.12 శాతం, నిజామాబాద్ రూరల్‌లో 81.94 శాతం, ఎడపల్లిలో 80.89, జక్రాన్‌పల్లిలో 80.73 శాతం, బాల్కొండలో 80.55 శాతం, ముప్కాల్‌లో 80.25 శాతం, చందూర్‌లో 80.16 శాతం, ఏర్గట్లలో 79.89 శాతం, కమ్మర్‌పల్లిలో 79.02 శాతం, నందిపేట్‌లో 78.05 శాతం, రెంజల్‌లో 77.01 శాతం, మెండోరాలో 75.89 శాతం, మాక్లూర్‌లో 74.02 శాతం, మోపాల్‌లో 70.77 శాతం, వేల్పూర్‌లో 70.17 శాతం, మోర్తాడ్‌లో 67.97 శాతం, కోటగిరిలో 67.86 శాతం, వర్నిలో 66.14 శాతం, ఇందల్వాయిలో 65.19 శాతం, బోధన్‌లో 64.88 శాతం, ధర్పల్లిలో 63.68 శాతం, భీమ్‌గల్‌లో 63.49 శాతం, సిరికొండ మండలంలో 59.72 శాతం లక్ష్యం పూర్తయ్యింది.

## మహిళా సాధికారతకు రుణాలు దోహదం..

మహిళా ఆర్థిక సాధికారతకు రుణాలు ఎంతో దోహద పడుతున్నాయి. స్వయం సహాయక సంఘాలు వ్యాపారాలు ఏర్పాటు చేసుకోవడానికి, ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి రుణాలు ఎంతో కీలకం. దీంతో రుణాల పంపిణీ లక్ష్యాన్ని ఎప్పటికప్పుడు పూర్తి చేస్తూ వస్తున్నాం. అవసరమై సమీక్షలు నిర్వహిస్తూ జిల్లా కలెక్టర్ సలహాలు, సూచనలతో బ్యాంకు లింకేజీ రుణాలు సంఘాలకు త్వరగా అందేలా కృషి చేస్తున్నాం.

–చందర్ నాయక్, డీఆర్డీవో పీడీ

# రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం..

**కార్పొరేషన్ చైర్మన్ల నియామకాలు రద్దు..!**

హైదరాబాద్,డిసెంబర్10 (అక్షరంన్యూస్)

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకున్నది. రాష్ట్రంలోని పలు కార్పొరేషన్ చైర్మన్ల నియామకాలను రద్దు చేసింది. ఈ మేరకు నియామకాలను రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకున్నది. రాష్ట్రంలోని పలు కార్పొరేషన్ చైర్మన్ల నియామకాలను రద్దు చేసింది. ఈ మేరకు నియామకాలను రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం ఆదేశాల నేపథ్యంలో 54 మంది కార్పొరేషన్ల చైర్మన్ల నియామకాలను రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది.బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న సమయంలో ఆయా కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించిన విషయం తెలిసిందే. గత ఎన్నికల్లో గెలుపొందిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ప్రభుత్వం మారడంతో ఇప్పటికే పలు కార్పొరేషన్ల చైర్మన్లు తమ పదవులకు రాజీనామాలు చేశారు. ఇదిలా ఉండగా.. రెండు రోజుల కింద సర్కారు.. ప్రభుత్వ సలహాదారులుగా ఉన్న ఏడుగురిని తొలగించిన విషయం తెలిసిందే. వీరితో పాటు స్పెషల్ ఆఫీసర్ల నియామకాలను సైతం రద్దు చేసింది.

# షబ్బీర్ ఇంట్లో ఏండ్లుగా ప్రభుత్వ ఉద్యోగులు

- **బయటి కన్నా.. ఇంట్లో ఉన్న కలుపు మొక్కలపై దృష్టి సారించాలి**
- **కోట్ల రూపాయల ప్రజాధనం వృథా**
- **సీఎం రేవంత్ ఇకనైనా ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలి..**
- **కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి**

**సీఎం రేవంత్‌రెడ్డి బయటి కలుపుమొక్కల కన్నా ఇంట్లో ఉన్న కలుపు మొక్కలపై ముందు దృష్టి సారించాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రెండు రోజులుగా రాష్ట్రంలో విద్యుత్ శాఖలో జరిగిన రూ.80 వేల కోట్ల అవినీతి గురించి చర్చ జరుగుతుందని అన్నారు.**




హైదరాబాద్,డిసెంబర్10 (అక్షరంన్యూస్)

సీఎం రేవంత్‌రెడ్డి బయటి కలుపుమొక్కల కన్నా ఇంట్లో ఉన్న కలుపు మొక్కలపై ముందు దృష్టి సారించాలని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రెండు రోజులుగా రాష్ట్రంలో విద్యుత్ శాఖలో జరిగిన రూ.80 వేల కోట్ల అవినీతి గురించి చర్చ జరుగుతుందని అన్నారు. ఈ స్కాం ఈ నాలుగేండ్లలో జరిగింది కాదని అన్నారు. గతంలో రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడే జరిగిందని.. ఇందులో రాజకీయ నాయకుల ప్రమేయం కూడా ఉండవచ్చని ఆరోపించారు. ఈ స్కాం విద్యుత్ శాఖ సీఎండీ ప్రభాకర్ రావు, అధికారులు చేసినది కాదని అన్నారు. మాజీ మంత్రి షబ్బీర్ అలీ ఇంట్లో నాయక్ అనే విద్యుత్ శాఖ ఉద్యోగి 18 సంవత్సరాలుగా పని చేస్తున్నాడని అతని జీతం నెలకు రూ. లక్షన్నర వరకు ఉంటుందని, షబాజ్ అనే మైనార్టీ శాఖ ఉద్యోగి 15 సంవత్సరాలుగా షబ్బీర్ అలీ ఇంట్లో పని చేస్తున్నారని అతని జీతం కూడా రూ. లక్ష వరకు ఉంటుందని అన్నారు.

7 సార్లు ఎమ్మెల్యేగా ఓడిన షబ్బీర్ ఇంట్లో ఏ హోదాతో వీరు పని చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ లెక్కన వీళ్ల జీతాల ద్వారా ఇప్పటికే రూ. 2 కోట్లకు పైగా ప్రజాధనం వృథా చేశారని అన్నారు. రేవంత్ రెడ్డి, మాణిక్ ఠాకూర్.. షబ్బీర్ అలీ ఇంటికి వెళ్లినప్పుడు ఈ ఉద్యోగులు కనబడలేదా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ ఇకనైనా ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయాలపై సమగ్ర విచారణ చేపట్టాలని అన్నారు. ఏడు సార్లు ఓడిపోయిన వ్యక్తి మంత్రి పదవి కోసం సీఎం చుట్టూ తిరుగుతున్నాడని అన్నారు. సీఎం సమయమిస్తే స్వయంగా కలిసి వివరాలు అందిస్తానని తెలిపారు. సీఎం హోదాలో మాజీ సీఎం కేసీఆర్‌ను దవాఖా నలో కలవడం హర్షణీయమని అన్నారు. తాను కూడా త్వరలో కేసీఆర్‌ను పరామర్శిస్తానని అన్నా రు. సమావేశంలో కౌన్సిలర్ మోత్కురి శ్రీకాంత్, బీజేపీ నాయకులు తేలు శ్రీను, భరత్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి చౌటుప్పల్‌లో ఘనస్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

హైదరాబాద్,డిసెంబర్10 (అక్షరంన్యూస్)

మునుగోడు ఎమ్మెల్యేగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసి నియోజకవర్గానికి మొదటిసారిగా ఆదివారం చౌటుప్పల్ పట్టణానికి వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వారికి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నన్ను భారీ మెజార్టీతో గెలిపించిన చౌటుప్పల్ మండల మరియు పట్టణ ముఖ్య కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియ జేశారు.ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి నాకు అవకాశం వచ్చిందని గతంలో ఎమ్మెల్యేగా గెలిపించినా,మన ప్రభుత్వం లేకపోవడంతో అభివృద్ధి అనుకున్న స్థాయిలో చేయలేకపోయానని,నా రాజీనామా తర్వాత నిధులు వచ్చాయి.కానీ పూర్తిస్థాయిలో అభివృద్ధి కాలేదన్నారు.ఇప్పుడు మన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది కాబట్టి మునుగోడు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానన్నారు. ముఖ్యంగా చౌటుప్పల్ మండలం మరియు మున్సిపాలిటీ పరిధిలో కాలుష్యాన్ని వెదజల్లే ఫార్మా కంపెనీలు వల్ల వాయు,జల కాలుష్యంతో ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ఆ కంపెనీలను తరలించాల్సిన అవసరం ఉందన్నారు. దీనితోపాటు చౌటుప్పల్ మున్సిపాలిటీ జనాభా రోజు రోజుకు పెరుగుతుండడంతో రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీల కోసం మాస్టర్ ప్లాన్ తయారుచేసి చౌటుప్పల్ మున్సిపాలిటీ హైదరాబాద్ తరహా అన్ని రకాలుగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు.చౌటుప్పల్ లో వర్షాకాలం వచ్చిందంటే చెరువు అలుగు సమస్యతోనే ఒక ప్రాంతం మునిగిపోతుంది కావున శాశ్వత పరిష్కారం చూపేందుకు నేను గతంలో చెప్పానని, మన ప్రభుత్వమే అధికారంలోకి వచ్చింది కాబట్టి చౌటుప్పల్ మున్సిపాలిటీ మరియు మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతానని తెలియజేశారు.

# ఐపీఎల్ లో రూ.10 కోట్లకు పైగా ధర పలికే స్టార్ ప్లేయర్స్



హైదరాబాద్ డిసెంబరు 10 (అక్షరం న్యూస్)

ఇండియన్ ప్రీమియర్ లీగ్-17 కోసం ఈ నెల 19వ తేదీన ఆక్షన్ జరగనుంది. అయితే, ఈ వేలంలో కొత్త రికార్డులు బద్దలయ్యే ఛాన్స్ కనిపిస్తుంది. అన్ని ఫ్రాంచైజీలు ఇప్పటికే తమ ఆటగాళ్లను విడుదల, రిటైన్ చేసుకున్న వారి జాబితాను పంపించాయి. రాబోయే 2024 సీజన్ లో ఇరు జట్లకు రూ.100 కోట్ల పారితోషికం అందనుంది. ఇక, రాబోయే వేలంలో రూ.10 కోట్లకు పైగా దక్కించుకునే ఐదుగురు విదేశీ స్టార్ ఆటగాళ్లు వీరే.. అయితే, ఈ ఏడాది జరిగిన ప్రపంచకప్ లో ఆస్ట్రేలియా కప్ సాధించడంలో ట్రావిస్ హెడ్ కీలక పాత్ర పోషించాడు. అతడి ధనాధన్ ఇన్నింగ్స్ తో హెడ్ ను దక్కించుకునేందుకు పలు జట్లు పోటీ పడే అవకాశం ఉంది. ఈ సీజన్ ఐపీఎల్ వేలంలో సన్ రైజర్స్ హైదరాబాద్, పంజాబ్ కింగ్స్, కోల్ కతా నైట్ రైడర్స్ జట్లు ట్రావిస్ హెడ్ ను దక్కించుకోవాలని చూస్తున్నాయి. ఇక, ప్రపంచకప్ లో న్యూజిలాండ్ తరపున అత్యుత్తమ ప్రదర్శన చేసిన రచిన్ రవీంద్రను సైతం దక్కించుకునేందుకు ఐపీఎల్ ఫ్రాంచైజీల దృష్టి పెట్టాయి. రచిన్ బాగా బౌలింగ్ కూడా చేస్తుండటంతో అతడి కోసం ఫ్రాంఛైజీలు పోటీ పడే ఛాన్స్ ఉంది. ఇక, మిచెల్ స్టార్క్ చాలా కాలం తర్వాత మళ్లీ ఐపీఎల్ లో వేలానికి వస్తున్నాడు. స్టార్క్ చివరి సారిగా 2015లో ఆర్సీబీ తరపున ఆడాడు. అదే ఫ్రాంచైజీ నుంచి స్టార్క్ కు ఎక్కువ బిడ్లు వచ్చే ఛాన్స్ ఉంది. బెంగళూరు ఫ్రాంఛైజీ ఈ అనుభవజ్ఞుడైన బౌలర్ కోసం పోటీ పడే ఛాన్స్ కూడా ఉంది. మరో వైపు జోఫ్రా ఆర్చర్ ను ముంబై ఇండియన్స్ వదులుకోవడంతో స్టార్క్ ను దక్కించుకోవడానిక ట్రై చేస్తుంది. అలాగే, వరల్డ్ కప్ లో సౌతాఫ్రికా తరపున అద్భుతంగా రాణించి 20 వికెట్లు పడగొట్టాడు. ఐపీఎల్ ఫ్రాంచైజీల దృష్టిని ఆకర్షించిన ఈ స్టార్ బౌలర్ డిసెంబర్ 19న దుబాయ్ లో జరిగే వేలంలో మోస్ట్ వాంటెడ్ పేసర్ గా బరిలోకి దిగే ఛాన్స్ ఉంది. అలాగే, న్యూజిలాండ్ కు చెందిన మరో స్టార్ ప్లేయర్ డారిల్ మిచెల్ సాలిడ్ ను సైతం దక్కించుకోవడానికి పలు ఫ్రాంఛైజీలు పోటీ పడుతున్నాయి. అతని బ్యాటింగ్ పవర్ తో ధనాధన్ ఇన్నింగ్స్ తో రెచ్చిపోతాడు. దీంతో పాటు మిచెల్ బౌలింగ్ కూడా చేస్తాడు.. ఫీల్డింగ్ కూడా అద్భుతంగా చేస్తుండటంతో అతడ్ని దక్కించుకునేందుకు పోటీ గట్టిగానే ఉంటుంది.

# కోహ్లిని కెప్టెన్సీ నుంచి నేను తప్పించలేదు



హైదరాబాద్ డిసెంబరు 10 (అక్షరం న్యూస్)

టీమిండియా రన్ మిషిన్ విరాట్ కోహ్లి కెప్టెన్సీ ఎడిసోడ్‌పై బీసీసీఐ మాజీ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. కోహ్లిని తాను సారథ్య బాధ్యతల నుంచి తప్పించలేదని దాదా మరోసారి క్లారిటీ ఇచ్చారు. విరాట్ టీ20 కెప్టెన్సీ నుంచి తప్పుకుంటానంటే, పరిమిత? ఓవర్ల ఫార్మాట్ నుంచి మొత్తం తప్పుకోవాలని మాత్రమే తాను సూచించాన్నాడు. అది కూడా కోహ్లి మంచి కోసమే అలా చెప్పానని ఆయన తెలిపాడు. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో ఎదురైన ప్రశ్నకు స్పందిస్తూ గంగూలీ సమాధానం చెప్పారు. అయితే, 2021లో అనూహ్య పరిణామాల మధ్య విరాట్ కోహ్లి భారత జట్టు కెప్టెన్సీ పదవి నుంచి తప్పుకున్నాడు. తొలుత పరిమిత ఓవర్ల సారథ్య బాధ్యతల నుంచి తప్పుకున్న కోహ్లీ ఆ తర్వాత కెప్టెన్సీ నుం?చి పూర్తిగా తప్పుకున్నాడు. తనకు చెప్పకుండానే వన్డే కెప్టెన్సీ నుంచి తప్పించారని అప్పట్లో కోహ్లి చేసిన కామెంట్స్ సంచలనం మారాయి. వన్డే కెప్టెన్సీ నుంచి తనను తప్పించడంలో అప్పటి బీసీసీఐ చీఫ్ గంగూలీ కీలక పాత్ర పోషించాడని విరాట్ పరోక్షంగా విమర్శించారు. వన్డే కెప్టెన్సీ నుంచి తప్పిస్తున్నట్లు తనకు ఫోన్ ద్వారా మాత్రమే చెప్పారని విరాట్ కోహ్లీ అసంతృప్తి వ్యక్తం చేశాడు. కాగా, ఆ తర్వాత కూడా ఈ విషయంపై కోహ్లీ- గంగూలీ మధ్య పరోక్ష యుద్ధం కొనసాగింది. వీరిద్దరూ ఒకరికొరకు ఎదురుపడినప్పుడు కూడా మాట్లాడుకోలేదు.. ఐపీఎల్ 2023 సందర్భంగా వీరి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. కోహ్లీ సారథ్య బాధ్యతల నుంచి దిగిపోయాక రోహిత్ శర్మ టీమిండియా కెప్టెన్‌గా ఎంపిక చేశారు. అతని సారథ్యంలోనే భారత జట్టు ఇటీవల వన్డే ప్రపంచకప్‌లో ఆఖరి మెట్టుపై బోల్తా పడింది. అప్పటి వరకు అజేయ జట్టుగా ఉన్న టీమిండియా ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో ఓటమిపాలై మూడోసారి వరల్డ్ కప్ గెలిచే సువర్ణావకాశాన్ని టీమిండియా చేజార్చుకుంది.

# విరాట్ కోహ్లీల రికార్డులపై కన్నేశాడు



హైదరాబాద్ డిసెంబరు 10 (అక్షరం న్యూస్)

టీమిండియా 360 డిగ్రీ ప్లేయర్‌గా పేరుగాంచిన సూర్య కుమార్ యాదవ్.. ప్రస్తుతం ఫుల్ స్వింగ్‌లో ఉన్నాడు. అలాగే, టీ20 ఫార్మాట్‌లో సరికొత్త రికార్డులు నెలకొల్పే దిశగా దూసుకపోతున్నాడు. టీమిండియా తాజాగా సౌతాఫ్రికా టూర్‌కి సిద్ధమైంది. ఈ క్రమంలో పాకిస్థాన్‌కు చెందిన మహ్మద్ రిజ్వాన్, విరాట్ కోహ్లీల రికార్డులపై కన్నేశాడు. టీ20 క్రికెట్‌లో మెరుపు బ్యాటింగ్‌ను ప్రదర్శిస్తున్న సూర్యకుమార్ యాదవ్.. ఇప్పుడు రికార్డు హోల్డర్ విరాట్ కోహ్లీ ప్రత్యేక లిస్ట్‌లో చేరేందుకు సిద్ధమయ్యాడు. అంటే టీ20 క్రికెట్‌లో భారత్ తరపున అత్యంత వేగంగా 2000 పరుగులు చేసిన రికార్డు కింగ్ కోహ్లీ పేరిట ఉంది. విరాట్ కోహ్లీ 56 టీ20 ఇన్నింగ్స్‌ల ద్వారా 2000 పరుగులు పూర్తి చేసి రికార్డు సృష్టించాడు. ఈ రికార్డును సమం చేయడానికి సూర్యకుమార్ యాదవ్‌కు ఇప్పుడు 15 పరుగులు మాత్రమే కావాలి. సూర్య ఇప్పటికే 55 టీ20 ఇన్నింగ్స్‌ల్లో మొత్తం 1985 పరుగులు చేశాడు. క్షిణాఫ్రికాతో జరుగుతున్న తొలి టీ20 మ్యాచ్‌లో సూర్యకుమార్ యాదవ్ 15 పరుగులు చేస్తే, భారత్ తరపున అత్యంత వేగవంతమైన టీ20 క్రికెట్‌లో 2000 పరుగులు చేసి విరాట్ కోహ్లీ రికార్డును సమం చేయవచ్చు. టీ20 క్రికెట్‌లో అత్యంత వేగంగా 2000 పరుగులు చేసిన ఆటగాడిగా పాక్ ఆటగాడు బాబర్ ఆజం ప్రపంచ రికార్డు సృష్టించాడు. బాబర్ కేవలం 52 టీ20 ఇన్నింగ్స్‌ల్లోనే మొత్తం 2 వేల పరుగులు చేసి ప్రపంచ రికార్డు సృష్టించాడు. అలాగే 52 టీ20 ఇన్నింగ్స్‌ల ద్వారా 2000 పరుగులు పూర్తి చేసిన పాకిస్థాన్ ఆటగాడు మహ్మద్ రిజ్వాన్ 2వ స్థానంలో ఉన్నాడు. ఈ జాబితాలో విరాట్ కోహ్లీ మూడో స్థానంలో ఉన్నాడు. కింగ్ కోహ్లీ టీ20 క్రికెట్‌లో 56 ఇన్నింగ్స్‌ల ద్వారా 2000 పరుగులు చేశాడు.

# డికాక్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ ట్రేడ్ చేసుకోనుందా?

హైదరాబాద్ డిసెంబరు 10 (అక్షరం న్యూస్)

ఐపీఎల్-2024 సీజన్ వేలానికి ముందు టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ట్రేడింగ్ సంచలనంగా మారింది. గుజరాత్ టైటాన్స? జట్ట కెప్టన్ గా ఉన్న హార్దిక్ పాండ్యాను రూ.15 కోట్లకు ట్రేడింగ్ ద్వారా ముంబై ఇండియన్స్ దక్కించుకుంది. ఇప్పుడు తాజాగా మరో స్టార్ ప్లేయర్ ఫ్రాంచైజీ మారనున్నట్లు సమాచారం. దక్షిణాఫ్రికా వికెట్ కీపర్ బ్యాటర్, లక్నో సూపర్ జెయింట్స్ స్టార్ ఓపెనర్ క్వింటన్ డికాక్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ ట్రేడ్ చేసుకోనున్నట్లు పలు రిపోర్టులు వెల్లడించాయి. అయితే, డికాక్ ప్రస్తుతం అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఇటీవల ముగిసిన వన్డే ప్రపంచకప్ లో బ్యాటింగ్ లో దుమ్మురేపాడు. గత కొన్ని సీజన్ల నుంచి ఎస్ఆర్‌హెచ్‌కు సరైన ఓపెనింగ్ జోడి లేకపోవడంతో డికాక్‌ను దక్కించుకోవాలని సన్ రైజర్స్ చూస్తుంది. ఇప్పటికే లక్నోతో పాటు డికాక్‌తో కూడా ఎస్ఆర్‌హెచ్ యాజమాన్యం సంప్రదింపులు చేసినట్లు టాక్. కాగా ఐపీఎల్-2023 మినీ వేలంలో డికాక్‌ను రూ. 6.75 కోట్లకు లక్నో దక్కించుకుంది. ఐపీఎల్-2024 సీజన్‌కు కూడా అతడినికి లక్నో రిటైన్ చేసుకుంది. ఇప్పటి వరకు 96 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడిన డికాక్.. 2907 రన్స్ చేశాడు. టెస్టు, వన్డేలకు రిటైర్మెంట్ ఇచ్చిన డికాక్.. కేవలం టీ20ల్లో మాత్రమే ఆడుతున్నాడు. కాగా ఐపీఎల్-2024కు సంబంధిచిన వేలం పాట డిసెంబర్ 19న దుబాయ్ వేదికగా జరుగబోతుంది.

## ఆ ముగ్గురే సన్‌రైజర్స్ టార్గెట్..



హైదరాబాద్ డిసెంబరు 10 (అక్షరం న్యూస్)

క్రికెట్ ఫ్యాన్స్ అందరూ కూడా ఐపీఎల్ 2024 వేలంపైనే దృష్టి పెట్టారు. డిసెంబర్ 19న దుబాయ్ వేదికగా ఈ మినీ వేలం జరగనుండగా.. ఇందుకోసం బీసీసీఐ ఏర్పాట్లు వేగంగా చేస్తోంది.

ఇక 1166 మంది ప్లేయర్లు తమ పేర్లను వేలంలో రిజిస్టర్ చేసుకున్నారు. అలాగే ఇందులో నుంచి 77 మంది ప్లేయర్స్‌ను ఫ్రాంచైజీలు కొనుగోలు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇదిలా ఉండగా.. సన్‌రైజర్స్ జట్టు ఈసారి వేలంలో ముగ్గురు కీ ప్లేయర్స్‌ను కొనుగోలు చేయడమే టార్గెట్‌గా పెట్టుకుంది. ఒకవేళ అదే జరిగితే సన్‌రైజర్స్ హైదరాబాద్ పవర్‌ఫుల్ జట్టు కావడం పక్కా. 2023 ఐపీఎల్‌లో పేలవ ప్రదర్శన కనబరిచిన సన్‌రైజర్స్.. ఆ ఏడాది అత్యధిక డబ్బులతో కొనుగోలు చేసిన పలువురు ప్లేయర్స్‌ను విడిచిపెట్టింది. ఈ క్రమంలోనే జట్టులో 6 స్థానాలు మిగిలున్నాయి. ఇందులో విదేశీ ప్లేయర్స్ కోసం 3 స్థానాలు ఉండగా.. ఆ స్లాట్స్ కోసం ముగ్గురిపై టార్గెట్ పెట్టుకుంది కావ్య పాప, సన్‌రైజర్స్ యాజమాన్యం. కోట్లైనా సరే.. తగ్గేదేలే అంటూ కాసుల వర్షం కురిపించేందుకు హైదరాబాద్ సిద్దమైంది. వన్డే ప్రపంచకప్‌లో 3 శతకాలతో రెచ్చిపోయిన రచిన్ రవీంద్ర.. అటు బ్యాట్స్‌మెన్‌గా.. ఇటు బౌలర్‌గా రెండు బాధ్యతలు చేయగలడు. ఆల్‌రౌండర్ పాత్రకు సరిగ్గా సరిపోతాడు. దీంతో సన్‌రైజర్స్ రచిన్‌పై కన్నేసింది. ట్రావిస్ హెడ్ విధ్వంసకర ఓపెనర్ మాత్రమే కాదు.. మ్యాచ్‌ను ఈజీగా మలుపు తిప్పగలడు. వరల్డ్‌కప్ ఫైనల్‌లో భారత్‌పై అద్భుత సెంచరీ చేసిన విషయం తెలిసిందే. శ్రీలంకన్ మిస్టరీ స్పిన్నర్ వానిందు హసరంగా కోసం కూడా సన్‌రైజర్స్ పోటీ పడుతోంది. జట్టుకు లెగ్ స్పిన్నర్ సమస్య ఉండటంతో.. కచ్చితంగా వేలంలో కాసులు కురిపించడం ఖాయం.

## ఐపీఎల్ ఆడొద్దంటూ స్టార్ ప్లేయర్‌కు నోటీసులిచ్చిన ఇంగ్లండ్

హైదరాబాద్ డిసెంబరు 10 (అక్షరం న్యూస్)



ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్ 17 వేలం కోసం సన్నాహాలు ప్రారంభమయ్యాయి. డిసెంబర్ 19న దుబాయ్‌లో జరగనున్న వేలం ప్రక్రియ కోసం 1166 మంది ఆటగాళ్లు ఇప్పటికే రిజిస్టర్ చేసుకున్నారు. అయితే, ఈ జాబితాలో ఇంగ్లండ్ ప్రముఖ పేసర్ జోఫ్రా ఆర్చర్ పేరు కనిపించలేదు. జోఫ్రా గత సీజన్‌లో ముంబై ఇండియన్స్ తరపున ఆడాడు. ఐపీఎల్ 2022 వేలంలో, ఆర్చర్ ఆర్చర్‌ను ముంబై ఫ్రాంచైజీ రూ. 8 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే, గాయం కారణంగా అతను ఐపీఎల్ సీజన్ 15 ఆడలేదు. ఫిట్‌నెస్ సమస్య కారణంగా, అతను సీజన్ 16లో కేవలం 5 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. ఈ కారణంగా, జోఫ్రా ఆర్చర్‌ను ఈ వేలానికి ముందు ముంబై ఇండియన్స్ విడుదల చేసింది. అయితే వేలంలో కనిపిస్తాడని చెప్పుకొచ్చారు. ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు సూచనల మేరకు జోఫ్రా ఆర్చర్ ఐపీఎల్ నుంచి వైదొలిగాడు. జోఫ్రా ఆర్చర్ గత ఏడాది కాలంగా ఇంగ్లండ్ తరపున ఎలాంటి అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడలేదు. గాయం నుంచి కోలుకుంటున్న ఆర్చర్, ఇప్పుడు తన పనిభారాన్ని నిర్వహించడానికి %ఖూా% నుంచి వైదొలగాలని %జుజదీ% కోరింది. అంటే, ఐపీఎల్ ముగిసిన తర్వాత ఇక్కడ టీ20 ప్రపంచకప్ ప్రారంభం కానుంది. ఇందుకోసం ఆర్చర్ ఫిట్‌నెస్‌ను పర్యవేక్షించాలని ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు నిర్ణయించింది. అందుకే ఈసారి ఐపీఎల్ ఆడవద్దని జోఫ్రాకు సూచించింది. జోఫ్రా ఆర్చర్‌ను ముంబై ఇండియన్స్ 8 కోట్ల రూపాయలకు %ఖూా% 2022లో చేర్చుకుంది. ఇంగ్లండ్ క్రికెట్ తీసుకున్న ఈ నిర్ణయం తర్వాత జోఫ్రా ఆర్చర్ ఐపీఎల్ ఆడాలనుకున్నా ఆడలేడు. నిబంధనల ప్రకారం, ఓవర్సీస్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్‌లో ఆడేందుకు ప్రతి క్రీడాకారుడికి బోర్డు నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (%చీూజ%) అవసరం. కాబట్టి ఆర్చర్ ఐపీఎల్ ఆడలేడు. కాగా, టీ20 క్రికెట్‌లో ఇంగ్లండ్‌కు జోఫ్రా ఆర్చర్ ముఖ్యమైన ఆటగాడిగా మారబోతున్నాడు. గాయం కారణంగా ఆర్చర్ ఈ ఏడాది వన్డే ప్రపంచకప్ ఆడలేకపోయాడు. దీంతో ఇంగ్లండ్ భారీ నష్టాన్ని చవిచూసింది. ఈ విధంగా త్వరలో జరగనున్న టీ-20 ప్రపంచకప్ నేపథ్యంలో ఇంగ్లండ్ 'నో ఐపీఎల్' అనే ప్రచారాన్ని అమల్లోకి తెచ్చింది. హ్యారీ బ్రూక్‌తో పాటు ఆదిల్ రషీద్, క్రిస్ వోక్స్ సహా 34 మంది ఆటగాళ్లు ఐపీఎల్ వేలానికి రిజిస్టర్ చేసుకున్నారు.

# కెసిఆర్ అవినీతి కోట ..బయటపడితే ఏం చేస్తారు !

హైదరాబాద్ డిసెంబరు 10 (అక్షరం న్యూస్)

రాజీనామా.. తెలంగాణ ఉద్యమంలో కెసిఆర్ సృష్టించిన ట్రెండ్ ఇది.. బహుశా తెలంగాణ ఉద్యమం తారాస్థాయికి తీసుకుని వెళ్లే క్రమంలో ఆయన వేసిన తొలి అడుగు ఇదే. ఆనాడు డిప్యూటి స్పీకర్‌గా ఉన్న కెసిఆర్ ఆ పదవికి, సిద్దిపేట శాసనసభ్యత్వానికి రాజీనామా చేయడం ప్రపంచ చరిత్రలో ఓ మైలురాయి. ఆయన రాజీనామా తెలంగాణ ప్రజల్లో ఉత్తేజం నింపింది. జై కెసిఆర్ అన్న నినాదాలకు బీజం వేసింది. అలా మొదలైన ఆయన రాజీనామాల పరంపర ఉద్యమ ప్రస్థానంలో అనేకమార్లు కొనసాగింది. ఇప్పుడు మళ్లీ అదే అస్త్రం ఆయన ఉపయోగించబోతున్నారన్న ప్రచారం విస్తృతంగా సాగుతోంది. పార్లమెంట్ ఎన్నికల నాటికి గజ్వేల్ అసెంబ్లీకి రాజీనామా చేసి మెదక్ నుంచి పోటీకి దిగుతారని బిఆర్‌ఎస్ వర్గాల్లో అప్పుడే ప్రచారం మొదలయ్యింది. గతంలో ఉద్యమప్రస్థానంలో రాజీనామాలు చేసిన కెసిఆర్ ఇప్పుడు తన రాజకీయ భవిష్యత్ కోసం రాజీనామా చ ఏస్తారేమో చూడాలి. ఇందులో నిజమెంతో అన్నది త్వరలోనే తేలనుంది. ఎందుకంటే మరో మూడు నాలుగు నెలల్‌ఓ పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ రానుంది. ఇకపోతే

అసెంబ్లీ సమావేశాల వేళ అనూహ్యంగా ఆయన కాలుజారి పడడం..ఆస్పత్రిలో చికిత్స పొందడం వల్ల భవిష్యత్ రాజకీయాలపై కొంత ప్రభావం పడింది. దీంతో కొంతకాలం ఆయన వ్యూహాలను అమలు చేయడం ఆగవచ్చు.. మరోవైపు శాసనసభాపక్ష నేతగా కెసిఆర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీనిని బట్టి ఆయన అసెంబ్లీలో అడుగుపెట్టడం ఖాయంగా కనిపిస్తోంది. ఆరోగ్యం కుదుటపడ్డ తరవాత రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇకపోతే తాజాగా నిరంతర విద్యుత్ ఇవ్వడం ఒక ఎత్తయితే.. ఇప్పుడా విద్యుత్ చెల్లింపుల కుంభకోణం బద్దలు కానుంది. దాదాపు 85వేల కోట్ల బకాయిలు ఉన్నట్లు తేలింది. చెల్లింపులకు..నిధుల విడుదలకు పొంతన లేకుండా పోయింది. సిఎం రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్షకు ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి ప్రభాకర్ రావు హాజరు కాకపోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. తనకు ఆహ్వానం లేదని చెబుతున్నా..అది నమ్మశక్యంగా లేదు. ఉదయం నుంచి టీవీల్లో ఈ విషయం ఘోషిస్తున్నా..ఆయన అందుబాటులోకి రాలేదు. విద్యుత్ పంపిణీలో కూడా నిజానిజాలు ఆశ్చర్యం గొలిపేలా ఉన్నాయి. విద్యుత్ పంపిణీ రికార్డులు అడిగితే అధికారులు తెల్లమొహం వేసినట్లుగా తెలుస్తోంది. అలాగే విద్యుత్ కొనుగోళ్లకు సంబంధించిన వివరాలు కూడా అయోమయంగా ఉన్నాయి. ఈ క్రమంలో కెసిఆర్ అవినీతి, అక్రమాలపై రేవంత్ రెడ్డి సర్కార్ గట్టిగానే నిలదీసేలా ఉంది. దీనిపై శ్వేతపత్రం విడుదల చేసే పనిలో ఉన్నారు. ఈ క్రమంలో ఇక్కడ ఇరాజకీయాలను కెసిఆర్ ఎలా ఎదుర్కొంటారన్నది చూడాలి. అసెంబ్లీలో ప్రతిపక్షం లేకుండా తాను చెప్పిందే వేదంగా..ధర్మోపన్యాసం ఇచ్చిన కెసిఆర్, బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు అవినీతిపై నోరువిప్పాలి. మొననటికి మొన్న కెసిఆర్ అనుంగు శిశ్యుడు,ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి కుంభకోణం బట్టబయలు అయ్యింది. ఏడున్నర కోట్లు ఆర్టీసికి, విద్యుత్ శాఖకు బకాయిపడ్డట్లు తేలింది. దీనిపై ఇప్పటిదాక నోరు మెదపలేదు. ఇవన్నీ చుట్టుముడుతున్న వేళ కెసిఆర్ ఒక్కరే రాజీనామా చేస్తారా లేక అవినీతిలో మునిగిన బిఆర్‌ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా రాజీనామాలు చేస్తారా అన్నది చూడాలి. రాజీనామాలతో ఇక జనాన్ని బుకాయించడం మాత్రం సాధ్యం కాకపోవచ్చు. రాజీనామా చేసినప్పుడల్లా ఆయన ఇమేజ్ మరింత పెంచుకోవడంలో కెసిఆర్ సక్సెస్ అయ్యారు. కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు ఉద్యమం కోసం పదవిని గడ్డిపోచతో సమానంగా విసిరి పారేశారు. పదవులను తృణప్రాయంగా వదిలేసి ప్రజల్లోకి వెళ్లడం...అన్న ట్రెండ్ కెసిఆర్‌కు మాత్రమే సాధ్యమయ్యింది.

అసెంబల్ఈలో మళ్లీ లబ్ది పొందేందుకు గతంలో 9 నెలల ముందే అసెంబ్లీకి రాజీనామాలు చేసి ఎన్నికలకు

వెళ్లారు. అప్పుడు లబ్దిపొందారు. కానీ రాజీనామాలు అన్ని వేళలా అనచ్చి రాకపోవచ్చు. ఆనాడు రాజీనామాలు అవసరం..ఇప్పుడు అలాంటి పనిచేస్తే ప్రజలు స్పందించకపోవచ్చు కూడా. తెలంగాణ ఉద్యమంలోనూ..తొలి నాలుగేళ్ల పాలనలోనూ కెసిఆర్ ఏది చేసినా ప్రజలు సమర్థించారు. కానీ గత ఐదేళ్ల కాలంలో అహంకారం తలకెక్కిన కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల్లోకి నెట్టారు. తాజాగా విద్యుత్ బకాయిల జాబితా చూస్తేనే ఇది అర్థం అవుతోంది. నిరంతర విద్యుత్ ముసుగులో అరాచకాలు నడిపారు. ఇది ఒక్కటే ఇప్పుడు బయటకు వచ్చిన వ్యవహారం. ఇక ఆర్థిక శాఖపైనే ప్రభుత్వం శ్వేతపత్రిం విడుదల చేయబోతోంది. అప్పులకుప్ప వివరాలు సమర్పించబోతున్నది. మిషన్ భగీరథ..కాళేశ్వరం ప్రాజెక్ట్.. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం..ఇవన్నీ కూడా అవినీతికి ఆలవాలంగా నిలిచాయి. నీళ్లు,నిధులు నియామకాలు అన్న స్లోగన్‌తో ఉద్యమాన్ని గమ్యం చేరేలా చేసి...అధికారం చేపట్టిన తరవాత ఈ పదేళ్లలో ఇంతగా అవినీతికి పాల్పడడం క్షమించరాని విషయం. తెలంగాణ ఏర్పడ్డ తరవాత తొలి ముఖ్యమంత్రిగా తనకు వచ్చిన సీట్లతో సరిపెట్టుకోకుండా ఇతర పార్టీల వారిని కలుపు కున్నారు. ప్రతిపక్షం అన్నదే లేకుండా చేవారు. అందులో తెలంగాణతో సంబంధంలేని వారిని అనేకులను అక్కున చేర్చుకున్నారు. వారికి మంత్రి పదవులు కట్టబెట్టారు. పెద్ద ఎత్తున ఆకర్శక్ పథకాలకు పదను పెట్టారు. బలం 90 దాటింది. తెలంగాణ ఉద్యమంలో అందరికి అందుబాటులో ఉన్న నేతగా ఉన్న కెసిఆర్ ఎందుకనో సిఎం అయ్యాక అందరితో దూరంగా ఉంటూ వచ్చారు. ఎవరినీ దగ్గరకు రానీయకుంటా ప్రగతి భవన్‌కు మాత్రమే పరిమితం అయ్యారు. తనతో చనువుగా ఉన్న వారిని సైతం గేటుబయటనే పెట్టారు. ఇలా అవినీతి బయటకు పొక్కకుండా జాగ్రత్త పడ్డారు. కలుపుకోలుగుణం లేకపోవడం వల్ల వ్యతిరేక శక్తులు సంఘటితమయ్యాయి. ముఖ్యమంత్రి ప్రకటనలకు, అమలుకు పొంతన ఉండటం లేదని ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలే నిజమని ఇప్పుడు తేలింది. చీరల పంపిణీ, గొర్రెల పంపిణీ, చేపపిల్లల పంపిణీ అంతా కూడా పందేరంలా సాగడం కూడా ప్రజల్లో వ్యతిరేకతకు కారణం అవుతోంది. ఇవన్నీ ఒక ఎత్తయితే...అనేక పథకాలను ముందుకు తీసుకుని వెళ్లే క్రమంలో ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేసి తెలంగానను అప్పులకుప్పగా చేశారు. దీనికి సమాధానం చెబుతారా.. లేక రాజీనామాతో నోరుమూసుకుంటారా అన్నది చూడాలి.

# కొట్టుకు పోయిన గుండ్లకమ్మ రెండోగేటు

### సర్కార్ తీరుపై మండిపడ్డ విపక్షనేతలు

హైదరాబాద్ డిసెంబరు 10 (అక్షరం న్యూస్)

ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం మల్లవరంలోని కందుల ఓబులరెడ్డి జలాశయం (గుండ్లకమ్మ రిజర్వాయర్)కు చెందిన రెండో గేటు అడుగు భాగం శు క్రవారం రాత్రి కొట్టుకుపోయింది. దీనిపై సర్కార్ నిర్లక్ష్యమే కారణమని విపక్షాలు మండిపడ్డాయి. ఇంత నిర్లక్ష్యమా అని చంద్రబాబు, లోకేశ్, అచ్చన్నాయుడులు విమర్శలు గుప్పించారు. సీఎం జగన్ ఉత్తుత్తి బటన్లు నొక్కుతూ, పాలన గాలికొదిలేశారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ విమర్శించారు. గుండ్లకమ్మ ప్రాజెక్ట్ గేట్లు కొట్టుకుపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. ప్రజాధనం దోచి దాచుకునే బిజీలో సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. టీఎంసీకి, క్యూసెక్కుకు తేడా తెలియని వారికి నీటి పారుదల శాఖ కట్టబెట్టారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. ప్రభుత్వ తీరు మారకుంటే ప్రాజెక్టుల వద్ద ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఇప్పటికే ఓ గేటు కొట్టుకుపోయి ఏడాది గడిచినా దాని స్థానంలో కొత్తది ఏర్పాటు చేయలేదు. కాగా, శుక్రవారం రాత్రి 8:45 గంటలకు మరో గేటు కూడా విరిగి కొట్టుకుపోయింది. దీంతో ప్రాజెక్టులో నీళ్లన్నీ వృథాగా సముద్రం పాలవుతున్నాయి. జలాశయం కింద కుడి, ఎడమ కాలువల పరిధిలో 80 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. రిజర్వాయర్ లో చేపల

వేటతో 2 వేలకు పైగా మత్స్యకార కుటుంబాలు బతుకుతున్నాయి. ఈ క్రమంలో అధికారులు చర్యలు చేపట్టారు. గుండ్లకమ్మ రిజర్వాయర్ గేటు కొట్టుకుపోవడంతో సముద్రంలోకి నీళ్లు వృథాగా పోతున్నాయి. జలాశయం పూర్తి సామర్థ్యం 3.8 టీఎంసీలు కాగా, గతేడాది ఆగస్టులో 3వ గేటు కొట్టుకుపోయే సమయానికి జలాశయంలో 3 టీఎంసీల నీళ్లున్నాయి. ఆ సమయంలో 1.5 టీఎంసీలు సముద్రంలోకి వృథాగా పోయాయి. అయితే, గేటు మరమ్మతు చేయాలంటే మొత్తం జలాశయం ఖాళీ చేయాలని ఇంజినీరింగ్ అధికారులు సూచించారు. ఈ క్రమంలో ఆ గేటుకు తాత్కాలిక మరమ్మతు చేసిన తర్వాత జలాశయంలో నీటి నిల్వను 1.7 టీఎంసీలకే పరిమితం చేశారు. మిగ్ జాం తుపాను ముందు జలాశయంలో 1.3 టీఎంసీలే ఉన్నాయి. తుపాను కారణంగా భారీ వర్షాలతో ఎగువ ప్రాంతం నుంచి ఇన్ ఎ÷-లో ఎక్కువగా వచ్చింది. దీంతో 2.5 టీఎంసీల నీరు జలాశయంలో చేరగా, బుధవారం 2 గేట్లు ఎత్తి కొంత నీరు దిగువకు వదిలారు. ఈ క్రమంలో ప్రవాహ ధాటికి రెండో గేటులోని అడుగు భాగం కొంత కొట్టుకుపోయింది. దీంతో శుక్రవారం రాత్రి వరకూ అర టీఎంసీల నీరు వృథాగా పోయినట్లు తెలుస్తోంది. గేటు కొట్టుకుపోవడంతో స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. దీంతో అధికారులు అక్కడ విద్యుత్ సరఫరా నిలిపేశారు. వరద నీరు దిగువకు పోటెత్తుతుండడంతో జలాశయం పరీవాహక ప్రాంతం ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ తాజాగా ఆయా గ్రామాల్లో దండోరా వేయించారు. ఈ క్రమంలో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గేటుకు మరమ్మతు చేయించాలని కోరుతున్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్ట్ నిర్మించి 15 ఏళ్లు పూర్తి కాకముందే గేట్లు తుప్పు పట్టేశాయని స్థానికులు చెబుతున్నారు. మొత్తం 15 గేట్లలో చాలా వరకూ పాడయ్యాయని, వాటిని మార్చాలని నిపుణులు ప్రభుత్వానికి నివేదించారు. మరమ్మతులకు రూ.3 కోట్లతో సర్కారుకు ప్రతిపాదనలు సైతం పంపారు. 2022 జూన్ నెలలో రూ.98 లక్షలు మంజూరు చేశారు. ఈ ప్రాజెక్టును కేంద్ర అధికారులు సందర్శించి, మొత్తం 12 గేట్లు బాగు చేయాలని ప్రభుత్వానికి సూచించారు. ఈ క్రమంలో అధికారులు చర్యలు చేపడుతున్నారు.

# ఎవరి అభిప్రాయాలు వారికి ఉంటాయి: వార్నర్

హైదరాబాద్ డిసెంబరు 10 (అక్షరం న్యూస్)

రిటైర్మెంట్? విషయంలో ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మిచెల్? జాన్సన్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై దిగ్గజ క్రికెటర్? డేవిడ్ వార్నర్ తాజాగా స్పందించాడు. ఓ ప్రముఖ ఛానెల్?కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయంపై మాట్లాడాడు. మిచెల్? మాట్లాడిన విషయాన్ని తాను తప్పుబట్టనన్న వార్నర్ ఎవరి అభిప్రాయాలు వారికుంటాయని చెప్పాడు. వాటిని వ్యక్తపరిచే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని అతడు అన్నాడు. అసలేం జరిగిందంటే.. ఆసీస్ స్టార్ బ్యాటర్ డేవిడ్ వార్నర్, పాకిస్థాన్ టెస్టు సిరీస్ అనంతరం రెడ్?బాల్ క్రికెట్?కు గుడ్?బై చెప్పనున్నాడు. ఈ క్రమంలో, బాల్ టాంపరింగ్? వివాదంలో ఏడాది నిషేదం ఎదుర్కొన్న వార్నర్ గ్రాండ్ సెండాఫ్?కు అనర్హుడని జాన్సన్ అన్నాడు. దీనిపై తాజాగా స్పందించిన వార్నర్, ఈ వ్యాఖ్యలు చేశాడు. వార్నర్?కు కమిన్స్? మద్దతు.. ఈ వివాదం నేపథ్యంలో ఆసీస్ కెప్టెన్? ప్యాట్ కమిన్స్, వార్నర్?కు మద్దతుగా నిలిచాడు. అతడు వార్నర్, స్మిత్?తో కలిసి చాలా కాలంపాటు క్రికెట్ ఆడానని అన్నాడు. "మేము ఒకరినొకరికి మద్దతుగా నిలుస్తాం. నేను వార్నర్, స్మిత్?తో కలిసి అనేక సంవత్సరాలు క్రికెట్ ఆడాను. ఇలాంటి పరిస్థితుల్లో మనకు వస్తున్న మద్దతును



అప్పుడప్పుడు గుర్తుంచుకోవాలి. నన్ను నా తల్లిదండ్రులు గొప్పగా పెంచారు. అది నాకు ప్రతిరోజూ కష్టపడి పనిచేయడం నేర్పింది. అలా కష్టపడి చేయాలన్న ఆలోచనను నా తల్లిదండ్రులు నాలో నాటారు. మీరు ప్రపంచ వేదికపైకి వచ్చినప్పుడు ఏం జరుగుతుందో మీకు తెలియదు. మీ చట్టూ మీడియా ఉంటుంది. చాలా విమర్శలు వస్తాయి. దాంతోపాటు చాలా సానుకూల అంశాలు కూడా ఉన్నాయి. క్రికెట్?కు మద్దతు ఇవ్వడానికి ప్రజలు ఇక్కడికి వస్తున్నారు. ముఖ్యంగా ఆస్ట్రేలియన్ క్రికెట్. ఇది అద్భుతమైనది పరిణామం" అని కమిన్స్ అన్నాడు. పాకిస్థాన్, ఆస్ట్రేలియా గడ్డపై మూడు మ్యాచ్?ల టెస్టు సిరీస్? ఆడనుంది. ఈ సిరీస్?లో సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ (సిడ్నీ)తో జరిగే ఆఖరి మ్యాచ్?తో వార్నర్ టెస్టు కెరీర్?కు వీడ్కోలు పలకనున్నాడు.

# తడిసిన ధానయం కొనుగోళ్లు వెంటనే చేపట్టాలి

### నష్టపోయిన రైతుల్లో తీవ్ర ఆందోళన

హైదరాబాద్ డిసెంబరు 10 (అక్షరం న్యూస్)

వరి రైతుకు ఈ ఏడాది కాలం కలిసి రాలేదు. తెగుళ్లు, అధిక వర్షాలు, ఎలుకలు దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపాయి. తాజాగా తుపాన్ ప్రభావంతో వరి రైతులు తీవ్రంగా నష్టపోయారు. పంటచేతికి వచ్చే దశలో వరదల్లో పంట యావత్తూ మునిగిపోయింది. మరోవైపు మద్దతు ధర లభించే పరిస్థితి కానరావడం లేదు. వర్షం.. తెగుళ్లు.. ఎలుకలు.. ఇలా ధాన్యం రైతును దెబ్బతీశాయి. ఆరుగాలం కష్టించి సాగు చేసినా ఆశించిన దిగుబడులు రాక అన్నదాత అల్లాడుతున్నాడు. సాగు కష్టాలను అధిగమించి పండించిన ధాన్యానికి మార్కెట్‌లో మద్దతు గిట్టుబాటు ధర లేకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. తడిసిన ధాన్యం వెంటనే కొనుగోలు చేసి ఆదుకోవాల్సి ఉంది. నిబంధనలు పరిశీలిస్తే ధాన్యం విక్రయించుకునే పరిస్థితి లేదని రైతులు చెబుతున్నారు. యంత్రాలతో నూర్పిళ్లు చేస్తున్నందున తేమ ఉంటుందన్నారు. ఆర్‌బీకేలలో షరతులు సడలించాలని, తేమను పరిగణనలోకి తీసుకోకుండా కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. బహిరంగ మార్కెట్‌లో కూడా మద్దతు ధర అమలయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. మరోవైపు ఎకరాకు 5 నుంచి 10 బస్తాల వరకు దిగుబడులు తగ్గాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. మరో వైపు మార్కెట్‌లో ధాన్యం ధర పతనమైంది. ఒకవైపు దిగుబడులు తగ్గడం.. మరోవైపు ధర పతనంతో , అకాల వరదలు, వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఆర్‌బీకేల ద్వారా రైతుల నుంచి ధాన్యం కోనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించిందే కాని క్షేత్రస్థాయిలో చర్యలు లేవు. సకాలంలో కొనుగోళ్లు ప్రారంభం కాకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో రైతులు ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదనుగా బహిరంగ మార్కెట్‌లో వ్యాపారులు రైతుల నుంచి బస్తా రూ.1100కు కోనుగోలు చేస్తున్నారు. ఏటా 30 నుంచి 40 బస్తాల వరకు దిగుబడులు ఉండేవని ఈ ఏడాది పది బస్తాల వరకు తగ్గిపోయాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరాకు రూ.30 వేల నుంచి 37 వేల వరకు సాగు వ్యయమైందని.. ఈ పరిస్థితుల్లో అప్పులే మిగిలాయని వాపోయారు. తడిసిన ధాన్యం విషయంలో సడలింపులు ఇచ్చి రైతులను ఆదుకోవాలి.

## మధురపూడి విమానాశ్రయం విస్తరణ

### అభివృద్ది పనులకు నేడు సింధియా శంకుస్థాపన

### వివరాలు వెల్లడించిన ఎంపి మార్గాని భరత్

హైదరాబాద్ డిసెంబరు 10 (అక్షరం న్యూస్)

ఉభయ గోదావరి జిల్లాలకు ఎంతో ప్రధానమైన రాజమండ్రి మధురపూడి విమానాశ్రయం అభివృద్ధి పనులకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా శంకుస్థాపన చేయనున్నారు. కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ఆదివారం ఎయిర్ పోర్ట్ అభివృద్ధి పనులను ఇక్కడికి వచ్చి ప్రారంభించనున్నారని వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ చీఫ్, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ తెలిపారు. ఎంపీ మార్గాని భరత్ శనివారం మీడియాతో మాట్లాడుతూ ఆదివారం ఉదయం రాజమండ్రి విమానాశ్రయ టర్మినల్ విస్తరణ పనులకు కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా శంకుస్థాపన చేస్తారని తెలిపారు. టెర్మినల్ బిల్డింగ్ తదితర అభివృద్ధి పనులు రూ.347.15 కోట్లతో చేపడుతున్నట్టు ఎంపీ వెల్లడించారు. ఏనాటికైనా రాజమండ్రి విమానాశ్రయాన్ని ఇంటర్నేషనల్ స్థాయి విమానాశ్రయంగా చూడాలనేది పెద్ద కోరిక అని, మన రాజమండ్రి నుంచే ఢిల్లీ, ముంబయి, గోవా, కేరళ.. ఇలా అన్నిచోట్లకు వెళ్ళేలా ÷÷-లట్స్ ఉండాలని ఆకాంక్ష అన్నారు. లోక్ సభ సభ్యునిగా ఎన్నికైన నాటి నుంచీ ప్రయత్నించగా ఇన్నాళ్ళకు ఆ కల సాకారం అవుతోందని ఎంపీ భరత్ హర్షం వ్యక్తం చేశారు. ప్రతిరోజు రాజమండ్రి నుంచి గల్ఫ్ దేశాలకు 150-200 మంది రాకపోకలు సాగిస్తున్నారని చెప్పారు. టెర్మినల్ విస్తరణ, ఆధునికీకరణ, అభివృద్ధి పనులతో రాజమండ్రి విమానాశ్రయం సర్వాంగ సుందరంగా కనిపిస్తుందన్నారు. ఏడాది నుంచి ఏడాదిన్నర కాలంలో ఈ పనులన్నీ పూర్తి కావచ్చుననే ఎంపీ భరత్ ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా ఈ శంకుస్థాపన కార్యక్రమానికి కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో పాటు మురళీధరన్, అలాగే రాష్ట్ర మంత్రులు గుడివాడ అమర్నాథ్ తదితర ప్రముఖులు పెద్ద ఎత్తున హాజరు కాబోతున్నారని వైసీపీ ఎంపీ భరత్ తెలిపారు.


## ప్రమాణానికి ఉత్తమ్, కోమటిరెడ్డిలు దూరం

### ఎంపి పదవికి రాజీనామా చేయకపోవడమే కారణం

హైదరాబాద్ డిసెంబరు 10 (అక్షరం న్యూస్)

తెలంగాణ అసెంబ్లీలో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలంతా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ 100 మంది ఎమ్మెల్యేల చేత ప్రమాణం చేయించారు. కొంత మంది ఎమ్మెల్యేలు ప్రమాణం చేయలేదు. ఆయా కారణాల చేత ఎమ్మెల్యేలు ప్రమాణస్వీకారానికి హాజరు కాలేకపోయారు. మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఇంకా తమ ఎంపీ పదవులకు రాజీనామా చేయలేదు. దీంతో వారు ఎమ్మెల్యేలుగా ప్రమాణస్వీకారం చేయలేదు. ఇక మాజీ సీఎం కేసీఆర్ గాయం కారణంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. దీంతో వారు అసెంబ్లీకి రాలేదు. మాజీ మంత్రి కేటీఆర్ కూడా ఆస్పత్రిలో కేసీఆర్ దగ్గరే ఉండిపోవడంతో ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయలేక పోయారు. బీఆర్ఎస్ నుంచి కడియం శ్రీహరి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, పద్మారావు గౌడ్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి కూడా ఎమ్మెల్యేలుగా ప్రమాణం చేయలేదు. బీజేపీ ఎమ్మెల్యేలు అయితే అసెంబ్లీకే దుమ్మా కొట్టారు. ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ ఉంటే అసెంబ్లీకి రామని.. ప్రమాణం చేయమని గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రకటించారు. దీంతో బీజేపీకి చెందిన 8 మంది ఎమ్మెల్యేలు శాసనసభకు రాలేదు. ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారం పూర్తికాగానే అసెంబ్లీని ఈనెల 14కు ప్రొటెం స్పీకర్ వాయిదా వేశారు. సోమవారం రోజు స్పీకర్ ఎన్నిక కోసం బులెటిన్ విడుదల కానుంది. స్పీకర్ నామినేషన్ల కోసం రెండు రోజుల గడువు విధించింది. ఈనెల 14న గురువారం తిరిగి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవుతాయి. 15 న గురువారం రోజు స్పీకర్ ఎన్నిక జరగనుంది. 16న శుక్రవారం రోజు అసెంబ్లీ, మండలి జాయింట్ సెషన్ సమావేశం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ ప్రసంగించనున్నారు. శనివారం రోజు గవర్నర్ స్పీచ్‌కు ధన్యవాదాల తీర్మానం జరగనుంది. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రిప్లై ఇవ్వనున్నారు. స్పీకర్ రేసులో కాంగ్రెస్ నుంచి గడ్డం ప్రసాద్ కుమార్ ముందు వరుసలో ఉన్నారు. దాదాపుగా ఆయన పేరు ఖరారైనట్లు తెలుస్తోంది. విపక్షాల నుంచి ఇంకెవరైనా వేస్తారేమో వేచి చూడాలి.

## భారత్-దక్షిణాఫ్రికా సిరీస్ షెడ్యూల్..



హైదరాబాద్ డిసెంబరు 10 (**అక్షరం న్యూస్**)

దర్బన్‌లోని కింగ్స్‌మీడ్ వేదికగా భారత్-దక్షిణాఫ్రికా మధ్య జరగనున్న తొలి టీ20కి ముందు ఉత్కంఠ నెలకొంది. మ్యాచ్ ఆదివారం జరుగుతుంది. అయితే, ఈ మ్యాచ్‌కి ముందు ఓ సమస్య అభిమానులను కలవరపెడుతోంది. దర్బన్‌లో ఆదివారం వర్షం కురుస్తుందని వాతావరణ వివరాలు వెల్లడిస్తున్నాయి. ఇది ఖచ్చితంగా అభిమానులకు శుభవార్త కాదని సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు. ఆక్యూ వెదర్ ప్రకారం ఆదివారం 45 శాతం వర్షం కురిసే అవకాశం ఉంది. అంటే వర్షం ఆటను ఆపివేయవచ్చు. అది ఆటగాళ్లకు, అభిమానులకు చాలా నిరాశ కలిగిస్తుంది. తేమ ఎక్కువగా ఉంటుంది. ఇది మధ్యలో ఉన్న ఆటగాళ్లకు అసౌకర్యంగా ఉంటుంది. ఉష్ణోగ్రత 21-మార్క్ చుట్టూ ఉంటుందని పేర్కొంది. ఆతిథ్య జట్టుకు ఐడెన్ మార్క్రామ్ నాయకత్వం వహిస్తుండగా, భారత జట్టుకు సూర్యకుమార్ యాదవ్ బాధ్యతలు నిర్వహించనున్నాడు. టీ20 ప్రపంచకప్‌నకు సన్నద్ధమయ్యేందుకు ఇదో మంచి అవకాశం అని ఇరు జట్లు భావిస్తున్నాయి. సిరీస్‌లో ఇది తొలి గేమ్ కావడంతో ఇరు జట్లు విజయంతో ఆరంభించాలని చూస్తున్నాయి. రాత్రి 7:30 గంటలకు మ్యాచ్ ప్రారంభమవుతుంది.

భారత్-దక్షిణాఫ్రికా సిరీస్ షెడ్యూల్..

టీ20 సిరీస్..

డిసెంబర్ 10: 1వ %ు20×%- కింగ్స్‌మీడ్, దర్బన్

డిసెంబర్ 12: 2వ %ు20×%- సెయింట్ జార్జ్ పార్క్, గ్కెబెర్హా

డిసెంబర్ 14: 3వ %ు20×% - న్యూ వాండరర్స్ స్టేడియం, జోహన్నెస్‌బర్గ్

వన్డే సిరీస్..

డిసెంబర్ 17: 1వ %ూణ×% - న్యూ వాండరర్స్ స్టేడియం, జోహన్నెస్‌బర్గ్

డిసెంబర్ 19: 2వ %ూణ×% - సెయింట్ జార్జ్ పార్క్, గ్కెబెర్హా

డిసెంబర్ 21: 3వ %ూణ×%- బోలాండ్ పార్క్, పార్ల్

టెస్ట్ సిరీస్..

డిసెంబర్ 26-30: 1వ టెస్ట్- సూపర్‌స్పోర్ట్ పార్క్, సెంచూరియన్

జనవరి 3-7: 2వ టెస్ట్- న్యూలాండ్స్, కేప్ టౌన్

దక్షిణాఫ్రికాతో సిరీస్‌కు భారత జట్టు:

భారత టీ20 జట్టు..

యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, రుతురాజ్ గైక్వాడ్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), రింకూ సింగ్, శ్రేయాస్ అయ్యర్, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), జితేష్ శర్మ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా (వైస్ కెప్టెన్, వైస్ కెప్టెన్). సుందర్, రవి బిష్ణోయ్, కుల్దీప్ యాదవ్, అర్షదీప్ సింగ్, మహ్మద్ సిరాజ్, ముఖేష్ కుమార్, దీపక్ చాహర్.

దక్షిణాఫ్రికా టీ20 జట్టు: ఐడెన్ మార్క్‌రామ్ (కెప్టెన్), ఒట్నీల్ బార్ట్‌మన్, మాథ్యూ బ్రిట్జ్‌కే, నాంద్రే బెర్గర్, గెరాల్డ్ కోయెట్జీ, డొనోవన్ ఫెరీరా, రీజా హెండ్రిక్స్, మార్కో జాన్సెన్, డేవిడ్ మిల్లర్, హెన్రిచ్ క్లాసెన్, స్యాబ్స్‌హమ్, తబ్రీస్తాన్, ఆండిలే, కేశవ్ త్రిస్థాన్, ఆండిలే లిజాడ్ విలియమ్స్. లుంగీ ఎన్గిడీ.

## హాయ్ నాన్న... ట్విట్టర్ రివ్యూ వచ్చేసింది...

**ఓవరాల్‌గా ఫ్యామిలీ అడియన్స్ మెప్పించిన హాయ్ నాన్న**



హైదరాబాద్ డిసెంబరు 10 (**అక్షరం న్యూస్**)

టాలీవుడ్ న్యాచురల్ స్టార్ నాని హీరోగా నటించిన తాజా చిత్రం 'హాయ్ నాన్న'. నాని 30గా తెరకెక్కుతున్న ఈ సినిమాతో శౌర్యువ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. తాజాగా ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇక ఈ సినిమా సోషల్ మీడియా రివ్యూలు చూసుకుంటే.. బొమ్మ బ్లాక్ బస్టర్ అని తెలుస్తుంది. కథలోకి వెళితే.. ముంబైకి చెందిన విరాజ్(నాని) ఓ ఫ్యాషన్ ఫోటోగ్రాఫర్. తన కూతురు మహి(బేబీ కియారా ఖన్నా) అంటే విరాజ్‌కు ప్రాణం. పుట్టుకతోనే అరుదైన వ్యాధితో బాధపడతున్న మహికి అన్నీ తానై చూసుకుంటాడు. అయితే ప్రతి రోజు రాత్రి కూతురికి సరదాగా కథలు చెప్పడం విరాజ్‌కి అలావాటు. ఆ కథల్లోని హీరో పాత్రని నాన్నతో పోల్చుకోవడం మహికి అలవాటు. ఓ సారి అమ్మ కథ చెప్పమని అడుగుతుంది మహి. నువ్వు క్లాస్ ఫస్ట్ వస్తే చెబుతానంటాడు. అమ్మ కథ కోసం కష్టపడి చదివి క్లాస్ ఫస్ట్ వస్తుంది. అయినా మహికి తన అమ్మ కథని చెప్పడు విరాజ్. అయితే మహీకి అమ్మ గురించి చెప్పడానికి విరాజ్ ఎందుకు ఆలోచిస్తుంటాడు. అసలు విరాజ్ భార్య ఎవరు, ఆమె ఎందుకు విరాజ్‌ను వదిలేసి వెళ్ళిపోయింది ?, విరాజ్ జీవితంలోకి యశ్న (మృణాల్ ఠాకూర్) ఎలా వస్తోంది ? అనేది తెలియాలంటే హాయ్ నాన్న మూవీ చూడాల్సిందే. ఇక ఈ సినిమా చూసిన నెటిజన్లు హాయ్ నాన్న ఒక ఎమోషనల్ రైడ్ అని చెబుతున్నారు. ముఖ్యంగా కథలోని భావోద్వేగాలు, మలుపులు, నాని, మృణాల్, బేబి కియారా నటన, సినిమా బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ సినిమాకు హైలెట్‌గా నిలిచాయని చెబుతున్నారు. అయితే సినిమాలో కొన్ని సీక్వెన్సె స్లోగా సాగడం, అలాగే కొన్ని రొటీన్ సీన్స్ సినిమాకి మైనస్ అయ్యాయని తెలిపారు. ఓవరాల్ గా ఈ 'హాయ్ నాన్న' చిత్రం ఫ్యామిలీ ఆడియన్స్ ను చాలా బాగా మెప్పిస్తోందని అంటున్నారు.

# శ్రీశాంత్‌కు షాక్ కు లీగల్ నోటీసులు జారీ



హైదరాబాద్ డిసెంబరు 10 (**అక్షరం న్యూస్**)

టీమ్‌ఇండియా మాజీ ప్లేయర్ శ్రీశాంత్?కు షాక్? తగిలింది. లెజెండ్స్? లీగ్? క్రికెట్- ఎల్?ఎల్?సీ కమిషనర్? అతడికి లీగల్? నోటీసులు జారీ చేశారు. శ్రీశాంత్?, టోర్నమెంట్?లో ఆడుతూ తన కాంట్రాక్ట్?ను ఉల్లంఘించాడని అందులో పేర్కొన్నారు. గంభీర్?పై ఆపోపణలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్? చేసిన వీడియోలను ఎల్?ఎల్?సీ తప్పుబట్టింది. ఆ వీడియోలు డిలీట్? చేస్తేనే అతడితో తదుపరి చర్చలు జరుపుతామని తెలిపింది. అటు అంపైర్లు కూడా ఈ గొడవపై తమ రిపోర్ట్?ను ఎల్?ఎల్?సీ యాజమాన్యానికి సమర్పించారు. అయితే అందులో శ్రీశాంత్?ను గౌతమ్ గంభీర్ ఫిక్సర్ అన్నాడన్న విషయం ఎక్కడా పేర్కొనలేదు. ఎల్?ఎల్?సీలో భాగంగా ఇటీవల ఇండియన్ క్యాపిటల్స్, గుజరాత్ జెయింట్స్ మధ్య మ్యాచ్ జరిగింది. ఇండియా క్యాపిటల్స్? జట్టుకు గంభీర్ కెప్టెన్ కాగా, శ్రీశాంత్ గుజరాత్?కు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ మ్యాచ్? రెండో ఓవర్?లో శ్రీశాంత్ బౌలింగ్?లో గంభీర్, వరుసగా సిక్స్?, ఫోర్ కొట్టి ఊపుమీదున్నాడు. ఈ క్రమంలో శ్రీశాంత్, గంభీర్ వైపు తీక్షణంగా చూశాడు. దీంతో గంభీర్ ఏ మాత్రం తగ్గకుండా ఏంటి అన్నట్లుగా శ్రీశాంత్?ను చూశాడు. దీంతో మైదానంలోనే ఇద్దరి మధ్య మాటల యుద్ధం మొదలైంది. ఇంతలో ఫీల్డ్ అంపైర్లు కలగజేసుకొని ఇద్దరికి నచ్చజెప్పారు. మ్యాచ్? తర్వాత శ్రీశాంత్? సోషల్ మీడియాలో ఓ వీడియో పోస్ట్? చేశాడు. అందులో "మైదానంలో గంభీర్? నన్ను 'ఫిక్సర్, ఫిక్సర్' అని అన్నాడు. నేను నవ్వుతూ ఏమన్నావ్? అని అడిగా అంతే. మళ్లీ తను అలాగే అన్నాడు. మధ్యలో వచ్చిన అంపైర్లతో కూడా పరుష పదజాలాన్ని ఉపయోగిస్తూ మాట్లాడాడు. నేను అతడిని ఒక్క మాట అనలేదు. చెడుగా ప్రవర్తించలేదు. అయితే అతడు 'సిక్సర్' అని అంటే నేను 'ఫిక్సర్' అని ప్రచారం చేస్తున్నానంటూ, అతడి మద్దతుదారులు అతడ్ని కాపాడాలని చూస్తున్నారు. ఇది సరైన పద్ధతి కాదు. ప్రజలు నిజాన్ని గమణించాలి" అని శ్రీశాంత్ అన్నాడు. ఇక గంభీర్?ను తాను రెచ్చగొట్టకపోయినా, అతడే తనతో గొడవ పడ్డాడని, అతడు సీనియర్లకూ మర్యాద ఇవ్వడని చెప్పాడు. ఇదిలా ఉండగా, దీనిపై గంభీర్ స్పందించాడు. టీమ్‌ఇండియా జెర్సీ ధరించి ఉన్న అతడి ఫొటోను షేర్ చేస్తూ, 'ప్రపంచం మొత్తం దృష్టిని ఆకర్షించాలని చూసినప్పుడు నవ్వుతూ ఉండాలి' అనే క్యాప్షన్ రాసుకొచ్చాడు. దీనికి మాజీ పేసర్ ఇర్ఫాన్ పఠాన్ స్పందించి 'నవ్వు సరైన సమాధానం బ్రదర్' అని కామెంట్ చేశాడు.

# సౌతాఫ్రికా గడ్డపై ప్రపంచ రికార్డ్ సృష్టించనున్న కింగ్ కోహ్లీ



హైదరాబాద్ డిసెంబరు 10 (**అక్షరం న్యూస్**)

భారత క్రికెట్ జట్టు డిసెంబర్ 10 నుంచి దక్షిణాఫ్రికా పర్యటనను ప్రారంభించనుంది. అక్కడ రెండు జట్ల మధ్య మొదట మూడు మ్యాచ్‌ల %ు%20 సిరీస్ జరగనుంది. ఆ తర్వాత మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌తో పాటు చివరగా రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ కూడా జరగనుంది. ఈ పర్యటన కోసం ప్రకటించిన మూడు ఫార్మాట్ స్క్వాడ్‌లలో, పరిమిత ఓవర్ల సిరీస్ కోసం చాలా మంది సీనియర్ ఆటగాళ్లకు విశ్రాంతి ఇచ్చారు. అయితే, టెస్టు సిరీస్‌లో విరాట్ కోహ్లితో సహా పలువురు సీనియర్ ఆటగాళ్లు జట్టులో చేరనున్నారు. ఈ టెస్టు సిరీస్‌లో ప్రపంచ క్రికెట్‌లో భారీ రికార్డ్ సృష్టించగల విరాట్‌పై అందరి దృష్టి ఉంది. 2023లో వన్డేలు, టెస్టుల్లో విరాట్ కోహ్లీ అద్భుత ప్రదర్శన చేశాడు. ఈ ఏడాది వన్డేల్లో కోహ్లీ 27 మ్యాచ్‌ల్లో 72.47 సగటుతో 1377 పరుగులు చేశాడు. ఇక టెస్టుల విషయానికొస్తే, కోహ్లీ 7 మ్యాచ్‌ల్లో 10 ఇన్నింగ్స్‌ల్లో 55.70 సగటుతో 557 పరుగులు చేశాడు. ఇప్పుడు దక్షిణాఫ్రికాతో జరిగే తొలి టెస్టు మ్యాచ్‌లో విరాట్ 66 పరుగులు చేస్తే.. ఈ ఏడాది అంతర్జాతీయ ఫార్మాట్‌లో 2000 పరుగుల మార్క్‌ను దాటడం ఖాయంగా నిలుస్తోంది. ఇప్పటివరకు, కోహ్లీ తన అంతర్జాతీయ క్రికెట్‌లో 6 సార్లు ఈ ఫీట్‌ను సాధించి, శ్రీలంక మాజీ ఆటగాడు కుమార సంగక్కరతో కలిసి సంయుక్తంగా నంబర్ వన్‌గా నిలిచాడు. ఒకవేళ కోహ్లీ ఆఫ్రికాలో 66 పరుగులు చేయగలిగితే, ప్రపంచ క్రికెట్‌లో ఒక క్యాలెండర్ ఇయర్‌లో ఏడుసార్లు 2000 పరుగుల మార్క్‌ను దాటిన తొలి ఆటగాడిగా రికార్డులకెక్కనున్నాడు. దక్షిణాఫ్రికాలో టెస్టు ఫార్మాట్‌లో విరాట్ కోహ్లీ రికార్డును పరిశీలిస్తే, కరేబీయన్ గడ్డపై విరాట్ ఏడు మ్యాచ్‌ల్లో 51.36 సగటుతో 719 పరుగులు చేశాడు. ఈ సమయంలో కోహ్లీ బ్యాట్‌తో రెండు సెంచరీలు, మూడు అర్ధసెంచరీలు చేశాడు. టెస్టుల్లో ఆఫ్రికన్ జట్టుపై కోహ్లీ రికార్డు గురించి మాట్లాడితే, అతను 14 మ్యాచ్‌లలో 24 ఇన్నింగ్స్‌లలో 56.18 సగటుతో 1236 పరుగులు చేశాడు. ఇందులో మూడు సెంచరీలు, నాలుగు అర్ధసెంచరీలతో కూడిన ఇన్నింగ్స్‌లు ఉన్నాయి.

దక్షిణాఫ్రికాతో సిరీస్‌కు భారత జట్టు:

భారత టీ20 జట్టు:

యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, రుతురాజ్ గైక్వాడ్, తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), రింకూ సింగ్, శ్రేయాస్ అయ్యర్, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), జితేష్ శర్మ (వికెట్ కీపర్), రవీంద్ర జడేజా (వైస్ కెప్టెన్, వైస్ కెప్టెన్). సుందర్, రవి బిష్ణోయ్, కుల్దీప్ యాదవ్, అర్షదీప్ సింగ్, మహ్మద్ సిరాజ్, ముఖేష్ కుమార్, దీపక్ చాహర్.

భారత వన్డే జట్టు:

రుతురాజ్ గైక్వాడ్, సాయి సుదర్శన్, తిలక్ వర్మ, రజత్ పాటిదార్, రింకూ సింగ్, శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్ (కెప్టెన్-వికెట్ కీపర్), సంజు శాంసన్ (వికెట్ కీపర్), అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, యుజ్వేంద్ర చాహల్ ముఖేష్ కుమార్, అవేష్ ఖాన్, అర్ష్దీప్ సింగ్, దీపక్ చాహర్.

భారత టెస్టు జట్టు:

రోహిత్ శర్మ (కెప్టెన్), శుభమన్ గిల్, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, రుతురాజ్ గైక్వాడ్, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్, మహ్మద్ సిరాజ్ , ముఖేష్ కుమార్, మహ్మద్ షమీ (ఫిట్‌నెస్ ఆధారంగా), జస్ప్రీత్ బుమ్రా (వైస్ కెప్టెన్), ప్రసిద్ధ్ కృష్ణ.

# అహ్మదాబాద్ పిచ్‌కు 'యావరేజ్' రేటింగ్

హైదరాబాద్ డిసెంబరు 10 (**అక్షరం న్యూస్**)

భారత్ వేదికగా ఈ ఏడాది జరిగిన వన్డే ప్రపంచకప్?కు విశేషాదరణ దక్కింది. తొలి మ్యాచ్ నుంచి ఆఖరి వరకు ఎంతో ఉత్కంఠగా సాగిన ఈ పోరులో తుది మ్యాచ్? భారత్ %ఇ% ఆస్ట్రేలియా మధ్య జరిగింది. అహ్మదాబాద్?లోని నరేంద్రమోదీ స్టేడియం వేదికగా ఈ మ్యాచ్?లో ఇరు జట్లు పోటాపోటీగా ఆడినప్పటికీ విజయం మాత్రం ఆస్ట్రేలియా జట్టుకు దక్కింది. అయితే వన్డే ప్రపంచ కప్?కు వేదికలుగా నిలిచిన కొన్ని స్టేడియాల పిచ్?లకు అంతర్జాతీయ క్రికెట్? కౌన్సిల్? (ఐసీసీ) రేటింగ్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో అహ్మదాబాద్?లోని నరేంద్రమోదీ స్టేడియానికి యావరేజ్ రేటింగ్ ఇచ్చింది. రెండో సెమీ ఫైనల్స్?కు వేదికైన కోల్?కతా ఈడెన్? గార్డెన్స్? కూడా అదే రేటింగ్?ను ఇచ్చింది. ఫైనల్స్?లో ఉపయోగించిన పిచ్‌కు ఐసీసీ మ్యాచ్ రిఫరీతో పాటు జింబాబ్వే మాజీ బ్యాట్స్‌మెన్ ఆండీ పైక్రాఫ్ట్ రేటింగ్ ఇచ్చారు. ఇక ఆస్ట్రేలియా- దక్షిణాఫ్రికా మధ్య జరిగిన సెమీ-ఫైనల్?కు వేదికైన కోల్‌కతాలోని ఈడెన్? గార్డెన్? పిచ్?కు మ్యాచ్ రిఫరీ జవగల్ శ్రీనాథ్ రేటింగ్ ఇచ్చాడు. గతంలోనూ భారత్‌తో ఆస్ట్రేలియా, పాకిస్థాన్? ఆడిన మ్యాచుల్లో పిచ్‌లకు ఐసీసీ రేటింగ్ ఇచ్చింది. చెన్నై వేదికగా ఆస్ట్రేలియా, భారత్ తలపడ్డాయి. ఆ తర్వాత అహ్మదాబాద్‌లో భారత్, పాకిస్థాన్ జట్లు ఢీకొట్టాయి. అయితే ఈ రెండు పిచ్‌లకు 'యావరేజ్' రేటింగ్ ఇచ్చింది. దీనిపై అప్పట్లో టీమ్?ఇండియా హెడ్? కోచ్? రాహుల్? ద్రవిడ్ అసహనం వ్యక్తం చేశాడు. కేవలం హైస్కోరింగ్ మ్యాచులపైనే ఫోకస్ పెట్టడం అనేది కరెక్ట్ కాదని ఆయన అన్నాడు. అది కూడా వన్డేల్లో అలా చేయకూడదని, బ్యాటర్ల టెక్నిక్‌కు ఓ పరీక్ష ఉండాలని చెప్పాడు. 'ఆ రెండు పిచ్‌లకు ఐసీసీ మేనేజ్?మెంట్ యావరేజ్ రేటింగ్ ఇచ్చింది. దీన్ని నేను ఏమాత్రం సమర్థించను. అవి చాలా మంచి వికెట్లని నా ఫీలింగ్' అని ద్రవిడ్ చెప్పాడు. మంచి పిచ్ అంటే భారీ స్కోర్లు నమోదవ్వాలనే ఆలోచనే తప్పని ఆయన అభిప్రాయపడ్డాడు. స్పిన్ బౌలింగ్, స్ట్రైక్ రొటేషన్, ఎఫెక్టివ్ బ్యాటింగ్ ఇలా ఎన్నో స్కిల్స్‌ను మెచ్చుకోవాల్సిన అవసరం ఉందని ఆయన గుర్తు చేశాడు.

# ఆపద సమయాల్లో చేయూతనందిద్దాం : విజయ్



హైదరాబాద్ డిసెంబరు 10 (అక్షరం న్యూస్)

మిగ్?జాం తుపాను కారణంగా తమిళనాడును వరదలు ముంచెత్తిన విషయం తెలిసిందే. భారీ వర్షాల ధాటికి వరదలు పోటెత్తడంతో చెన్నైతో పాటు కాంచీపురం, నాగపట్టనం, కడ్డలూరు, తిరువళ్లూర్?ను వరదలు ముంచెత్తాయి. చెన్నైలోని చాలా ప్రాంతాల్లో ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలన్నీ నీట మునిగాయి. సహాయక సిబ్బంది ఎంత శ్రమిస్తున్నా రోడ్లు వరదతో జలమట్టమవుతున్నాయి. అలాగే రైలు, విమాన సర్వీసులు కూడా దెబ్బతిన్నాయి. ప్రస్తుతం తుపాను తీరానికి చేరుకోవడంతో భారీ వర్షాలు తగ్గుముఖం పట్టాయి. నగరంలో కొన్ని చోట్ల నిలిచిన వర్షపు నీరు ఇంకిపోతోంది. దీంతో చెన్నై నగరం క్రమంగా సాధారణ స్థితికి చేరుకుంటోంది. ఈ పరిస్థితిలో బాధితులకు సాయం చేసేందుకు రాజకీయ సినీ ప్రముఖులు ముందుకొస్తున్నారు. మరోవైపు కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ కూడా ఈ ఘటనపై సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. తన అభిమానులందరూ స్వచ్ఛందంగా వచ్చి బాధితులను ఆదుకోవాలని కోరారు. మిగ్‌జాం తుఫాను భారీ వర్షాల కారణంగా ఎంతో మంది పిల్లలు, మహిళలు, వృద్ధులు ఇబ్బందులకు గురవుతున్నారు. తాగునీరు, ఆహారం వంటి కనీస వసతులు లేక వేలాది మంది నానాఅవస్థలు పడుతున్నారు. వరదల్లో ఎంతోమంది చిక్కుకున్నారు. తమను రక్షించాలని కోరుతూ సోషల్‌మీడియాలో ఇంకా వారి ఆర్తనాదాలు వినిపిస్తూనే ఉన్నాయి. ఈ సమయంలో, బాధిత ప్రాంతాల ప్రజలను ఆదుకోవడానికి ప్రభుత్వం చేపడుతున్న సహాయక చర్యల్లో నా అభిమానులంతా స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరుతున్నా అంటూ విజయ్ ట్విట్టర్ వేదికగా రాసుకొచ్చాడు.

# సల్మాన్‌ఖాన్‌తో స్టెప్పులేసిన సిఎం మమత బేనర్జీ



హైదరాబాద్ డిసెంబరు 10 (అక్షరం న్యూస్)

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ స్టేజ్‌పై చిందేశారు. పలువురు బాలీవుడ్ స్టార్ నటులతో కలిసి వేదికపై కాలు కదిపారు. 29వ కోల్‌కతా ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఇటీవలే అట్టహాసంగా ప్రారంభమైన విషయం తెలిసిందే. పశ్చిమబెంగా రాష్ట్ర సమాచార, సాంస్కృతిక వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో కేఐఎఫ్ఎఫ్ (ఐఎఈఈ) వేడుక గత మంగళవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ వేడుకకు దీదీతోపాటు ముఖ్య అతిథులుగా బాలీవుడ్ స్టార్ నటులు సల్మాన్ ఖాన్, అనిల్ కపూర్, సోనాక్షి సిన్హా, క్రికెటర్ సౌరభ్ గంగూలీ తదితరులు హాజరయ్యారు. వేడుకను కేఐఎఫ్ఎఫ్ థీమ్ సాంగ్‌తో ప్రారంభించారు. ఆ వెంటనే స్టేజ్‌పై ఉన్న సల్మాన్.. దీదీని డ్యాన్స్ చేయాల్సిందిగా రిక్వెస్ట్ చేశారు. దీంతో దీదీ వేదికపై కాలు కదిపి అందరినీ ఆకర్షించారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

# ఎన్‌టిఆర్‌తో అన్నీ సినిమాలాగా తీయను : ప్రశాంత్ నీల్



హైదరాబాద్ డిసెంబరు 10 (అక్షరం న్యూస్)

కేజీఎఫ్ సినిమాతో కన్నడ సినీ పరిశ్రమను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లాడు దర్శకుడు ప్రశాంత్ నీల్. ఆ తర్వాత కేజీఎఫ్ 2తో గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద రికార్డులను బద్దలు కొట్టేశాడు. ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ ప్రభాస్‌తో మరో ట్రెండ్ క్రియేట్ చేసే సలార్‌ను తెరకెక్కించాడు. ఈ సినిమా డిసెంబర్ 22న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా అనంతరం టాలీవుడ్ స్టార్ హీరో జూనియర్ ఎన్టీఆర్‌తో ఎన్టీఆర్ 31 సినిమా చేయనున్నాడు. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి మేకర్స్ పోస్టర్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. అయితే ఈ క్రేజీ కాంబో షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందా..ఎప్పుడెప్పుడు సినిమా నుంచి అప్?డేట్‌లు వస్తాయా అని తారక్ ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి నీల్ ఒక సాలిడ్ సర్‌ప్రైజ్ ఇచ్చాడు. ప్రస్తుతం సలార్ ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న ప్రశాంత్ నీల్ రీసెంట్?గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నాడు. ఈ ఇంటర్వ్యూలో ఎన్టీఆర్ 31 ప్రాజెక్ట్ గురించి చర్చ రాగా.. నీల్ మాట్లాడుతూ.. సినిమా స్టోరీ లైన్? గురించి ఓ హింట్ ఇచ్చాడు. ఈ సినిమా నా ముందు సినిమాలకంటే భిన్నంగా ఉంటుంది. నేను సినిమా జానర్? గురించి మాట్లాడను. కానీ, ఫ్యాన్స్? అందరూ ఇది యాక్షన్ ఫిల్మ్? అని అనుకుంటున్నారు. అయితే ఆడియన్స్?కు ఓ విషయం చెప్పాలనుకుంటున్నా. ఇది వరకు లాగా కాకుండా ఈ సినిమాను కొత్త జానర్? కథతో తెరకెక్కిస్తున్నా. ప్రేక్షకులకు దగ్గరయ్యే విధంగా కథ ఉంటుంది అని నీల్ చెప్పుకోచ్చారు. దీంతో సోషల్ మీడియాలో తారక్ ఫ్యాన్స్ సంబరాలు చేసుకుంటున్నారు.

# ట్రైలరే ఇలా ఉంటే.. మరీ సినిమా

## ప్రేక్షకులను భయపెట్టిస్తున్నా పిండం



హైదరాబాద్ డిసెంబరు 10 (అక్షరం న్యూస్)

ప్రేక్షకులను భయపెట్టడమే లక్ష్యంగా తెలుగులో అసలుసిసలైన హారర్ చిత్రం రాబోతోంది. అదే 'పిండం'. 'ది స్కేరియస్ట్ ఫిల్మ్' అనేది ఉపశీర్షిక. శ్రీరామ్, ఖుషీ రవి జంటగా నటించిన ఈ సినిమాతో సాయికిరణ్ దైదా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కళాహి మీడియా బ్యానర్‌పై యశ్వంత్ దగ్గుమాటి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమా డిసెంబర్ 15వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీగా విడుదలకు సిద్ధమవుతుండగా.. తాజాగా చిత్ర ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. 3 నిమిషాల 45 సెకన్లు ఉన్న ఈ ట్రైలర్ ఆద్యంతం మేకర్స్ చెప్పినట్లుగానే భయపెట్టేస్తోంది. ఈశ్వరీ రావుతో 'మరణం అనేది నిజంగానే అంతమా?. మరణించిన తరువాత ఏం జరుగుతుంది అనేది ఎవరైనా చెప్పగలరా?. కోరికలు తీరని వారి ఆత్మలు ఈ భూమ్మీద నిలిచిపోతాయా?. ఆ ఆత్మలు మనకు నిజంగానే హాని చేయగలవా?' అంటూ నిజ జీవితంలో కూడా ఎందరో తెలుసుకోవాలనుకునే ఆసక్తికర విషయాలను అవసరాల శ్రీనివాస్ అడగడంతో ట్రైలర్ ప్రారంభమైంది. చాలా కాలంగా ఎవరూ నివసించని ఒక ఇంటిలోకి హీరో శ్రీరామ్ కుటుంబం వస్తుంది. ఆ ఇంట్లో వారికి అనుకోని సంఘటనలు ఎదురవుతాయి. ఆత్మ ఆ కుటుంబానికి నిద్ర కూడా లేకుండా, ప్రాణ భయంతో వణికిపోయేలా చేస్తుంది. అలాంటి సమయంలో వారికి సాయం చేయడానికి వచ్చిన ఈశ్వరీ రావు 'మీ కుటుంబాన్ని వేధిస్తున్నది ఒక్క ఆత్మ కాదు' అని చెప్పడం మరింత ఉత్కంఠగా మారింది. అసలు అక్కడ ఏం జరుగుతుంది? ఆ ఆత్మల కథ ఏంటి? వాటి నుంచి శ్రీరామ్ కుటుంబాన్ని ఈశ్వరీ రావు రక్షించిందా? అనే ప్రశ్నలను రేకెత్తిస్తూ ట్రైలర్ నడిచింది. ఇక ప్రారంభంలో అవసరాల శ్రీనివాస్ అడిగిన ప్రశ్నలకు సమాధానం అన్నట్లుగా.. 'ఒక వస్తువుని తగలబెట్టినా, నరికినా, పూడ్చినా అది అంతమైపోతుందని మనం భ్రమపడతాం. కానీ ఆ వస్తువులోని అంతర్గత శక్తిని, ఆ ఎనర్జీని మనం ఎప్పటికీ నిర్మూలించలేం. ఇది శాశ్వత సత్యం' అని ఈశ్వరీ రావు చెప్పిన మాటతో ట్రైలర్‌ను ముగించిన తీరు ఆకట్టుకుంది. ట్రైలర్‌లో కెమెరా పనితనం, నేపథ్య సంగీతం కానీ హారర్ చిత్రానికి తగ్గట్టుగా ఉన్నాయి. మొత్తానికి ట్రైలర్ చూస్తుంటే థియేటర్‌లో ప్రేక్షకులు అసలైన హారర్ అనుభూతిని పొందడం ఖాయమనిపిస్తోంది. ఈ ట్రైలర్‌తో ఈ సినిమాపై అంచనాలు రెట్టింపవుతున్నాయి. ఇది యదార్థ సంఘటనల ఆధారంగా రాసుకున్న కథ అని, ఇంతటి భయానక హారర్ చిత్రాన్ని టాలీవుడ్ ఇంతవరకూ చూడలేదని చిత్ర బృందం చెబుతోంది. పిండం కథ ప్రస్తుతం అలాగే 1990 మరియు 1930 లలో.. ఇలా మూడు కాలక్రమాలలో జరుగుతుంది. స్క్రీన్‌ప్లే ఈ చిత్రానికి హైలైట్‌గా నిలవనుందని మేకర్స్ చెబుతున్నారు.

# యానిమల్‌లో ఆ సన్నివేశం గురించి ఆమె ఏం చెప్పిందంటే



హైదరాబాద్ డిసెంబరు 10 (అక్షరం న్యూస్)

త్రిప్తి డిమ్రి పేరు ఇప్పుడు ప్రతి దగ్గరా మారుమోగుతోంది. ఆమె అగ్ర నటి అని కాదు, లేదా ఆమె కథానాయకురాలిగా చేసిన సినిమా బాక్స్ ఆఫీస్ దగ్గర పెద్ద విజయం సాధించింది అని కాదు. ఆమె 'యానిమల్' చంనితిఎజీశ్రీ సినిమాలో చేసిన ఒక బోల్డ్ సన్నివేశంతో ఆమె పేరు మారుమోగిపోతోంది. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో వచ్చిన 'యానిమల్' సినిమాలో రణబీర్ కపూర్, రష్మిక మందన్న జంటగా నటించారు. ఈ సినిమాలో రెండో సగంలో రణబీర్ కపూర్ తో త్రిప్తి డిమ్రి కనిపిస్తుంది. అందులో భాగంగానే ఒక సన్నివేశంలో రణబీర్ తో పాటు త్రిప్తి నగ్నంగా కనిపిస్తారు. ఈ సన్నివేశం చెయ్యడానికి చాలా ధైర్యం ఉండాలి, అలాగే ఇది ఒక బోల్డ్ సన్నివేశం. దీని గురించి త్రిప్తి ఇంతవరకు మాట్లాడలేదు, ఇప్పుడు మాట్లాడుతున్నారు. విడుదలైన రోజు ఏమీ అంత బజ్ ఆమె గురించి రాలేదుట, కానీ రెండో రోజు నుంచీ ఆమె గురించి అందరూ ఆరా తీయడం మొదలెట్టారు అని చెప్తోంది. ఆమెకి కూడా చాలా మెసేజ్ లు, ఫోన్ కాల్స్ వచ్చాయి అని చెప్తోంది. "ఈ సినిమా రంగంలోకి రావటానికి, నటిని అవడానికి ఎవరూ నన్ను ఫోర్స్ చెయ్యలేదు. నాకిష్టమై నేను వచ్చాను. నటనలోకి దృష్టి పెట్టాక, నేను అన్ని రకాల పాత్రలను పోషించాలని అనుకున్నాను. నా పాత్ర కథకి ఎంత అవసరమో అంత చెయ్యడానికి కూడా నేను సిద్ధం అయ్యాను," అని చెప్పుకొచ్చింది. ఈ 'యానిమల్' సినిమా గురించి మాట్లాడుతూ, ముందుగా దర్శకుడు సందీప్ వంగా ఆ సన్నివేశం గురించి చెప్పారు, అలాగే కథ కూడా నేరేట్ చేశారు. నేను అలా చెయ్యడం కథకి చాలా అవసరం అనుకున్నాను, అందుకే చేసాను. షూటింగ్ చేసేటప్పుడు కేవలం నలుగురం మాత్రమే ఆ గదిలో వున్నాము అని చెప్పింది త్రిప్తి. "నేను, రణబీర్ కపూర్, దర్శకుడు సందీప్, సినిమాటోగ్రఫర్ మేము నలుగురమే ఆ గదిలో వుండి ఈ సన్నివేశం చేసాము. ప్రతి ఐదు నిముషాలకి దర్శకుడు సందీప్ నన్ను 'అర్ యు ఒకే' అని అడుగుతూనే వున్నారు. అలాగే ఈ సన్నివేశం చేసేటప్పుడు రణబీర్ ఎంతో నెర్వస్ గా ఫీల్ అయ్యారు, ఇది కథకి అవసరం," అని చెప్పింది త్రిప్తి ఆ సన్నివేశం గురించి. రణబీర్ చాలా మంచి నటుడే కాకుండా, మంచి వ్యక్తి కూడా. ఇందులో ఇంకో సన్నివేశం ఉంటుంది, అది నేను ఏమి జరిగిందో నిజం చెప్పడం, అప్పుడు నేను కొంచెం నెర్వస్ గా ఫీల్ అయితే, రణబీర్ అప్పుడు తాను కొత్త నటి అని చూడకుండా ఎంతో సపోర్ట్ చేసారని చెప్పింది. త్రిప్తి మొదటి క్రష్ షా రుఖ్ ఖాన్ అయితే, రణబీర్ కపూర్ రెండో క్రష్ అని చెప్పింది. "అతనితో నటించడం చాలా ఆనందంగా వుంది, అతను ఒక గొప్ప నటుడు, అలాగే గొప్ప మనిషి కూడా" అని చెప్పింది. ఇంతకు ముందు సినిమా 'బుల్ బుల్' లో రేప్ సన్నివేశంలో చెయ్యడం కష్టం అయింది, కానీ ఈ 'యానిమల్' లో ఇంటిమేట్ సన్నివేశం చెయ్యడం చాలా సులువుగా చేసేసా అని చెప్పింది త్రిప్తి.





Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609